ఈనాడు

తూర్పుగోదావరి

శనివారం అక్టోబరు 12, 2024

మీలోనూ ఉంది ఆ శక్తి

ఈనాడు, కాకినాడ: దుర్గాదేవీ నమోస్తుతే అంటూ విజయ రూపిణిని భక్తులు కొలుస్తారు. జ్ఞానం, ఐశ్వర్యం, శక్తి స్వరూపాల సమాహారమే జగన్మాత. మనలో ఉన్న బలహీనతలను అధిగమించి శక్తిని మేల్కొలిపి ముందడుగు వేయాల్సిన తరుణమిది. అమ్మవారు అందించే జీవన సూత్రాలు, మంచి- చెడులను బోధిస్తున్నాయి. ఈ దసరా వేళ.. ఆ ఆయుధాల విశేషాలేంటో చూద్దామా.



☛ దుర్గమ్మ నుంచి గ్రహించాల్సినవి ఎన్నో

☛ నేడు దసరా పండగ

1 శంఖం

"సంతోషానికి చిహ్నం.. శంఖ ధ్వని నిత్య సంతోషులుగా జీవకోటిని జీవించమని ప్రేరేపిస్తోంది."

● ఉమ్మడి జిల్లాలో 19.61 లక్షల కుటుంబాలు ఉన్నాయి. కొవిడ్..ఆ తర్వాత వైకాపా గతి తప్పిన పాలనతో వ్యవస్థలు దెబ్బతిన్నాయి. చాలా కుటుంబాల్లో సంతోషం కరవు. విజయాలు వరించాలని, కష్టాలు తీరి జీవనం సాగాలన్నది అందరి ఆకాంక్ష.

2 విల్లు

"గురి తప్పని లక్ష్యానికి చిహ్నం.. వెనుకడుగు వేయకుండా ముందుకు సాగితే అన్నీ విజయాలే."

● ఉమ్మడి జిల్లాలో ప్రాథమిక నుంచి డిగ్రీ వరకు 9.04 లక్షల మంది ఉన్నారు. నిరుద్యోగులూ లక్షల్లోనే. స్వయం ఉపాధి అవకాశాలకు కృషి చేయాలి.

3 త్రిశూలం

"ధైర్యానికి ప్రతీక.. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అవరోధాలు తొలగిస్తుంది." ● 2011 గణన ప్రకారం ఉమ్మడి తూర్పులో మహిళలు 28.28 లక్షల మంది. అనేకచోట్ల ఇంటా బయటా వేధింపులు ఎదురవుతున్నా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నారు. అన్నిరంగాల్లోనూ రాణిస్తున్నారు. తలచుకుంటే ప్రతి స్త్రీ ఓ శక్తిస్వరూపమే. ఆమెకు ఆమే సాటి.

4 ఖడ్గం

"పదునైన జ్ఞానానికి నిదర్శనం. దుర్గుణాలను నిర్మూలిస్తుంది."

● యువత గంజాయి, మత్తు వ్యసనాలకు బానిసలై, నేర చరిత వైపు వెళ్తూ జీవితాలు నాశనం చేసుకుంటున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వాస్తవ ప్రపంచంలో జీవించి, సన్మార్గంలో కష్టపడి రాణిస్తే అయినవారికి ఆనందం మిగిల్చినట్లే.

5 సుదర్శన చక్రం

"ధృడ సంకల్పానికి, ధర్మాచరణకు ప్రతీక. ఎలాంటి ఆపదలు ఎదురొచ్చినా ఎదుర్కోవాలని సూచిస్తోంది."

● వరదలు వంటి విపత్తులు వెంటాడే గోదావరి, సాగర తీర ప్రాంతాలివి.. ఆపదలను ధైర్యంగా ఎదుర్కొంటున్నా సాంత్వన చేకూర్చే చర్యలు ప్రభుత్వం నుంచి ఊపందుకోవాలి.

6 కమలం

'త్యాగానికి చిహ్నం. మట్టిలో మాణిక్యంలా, బురదలో పుట్టిన కలువలా వికసించాలని అర్థం."

● మన వద్ద శ్రామికులు 21.7 లక్షలు ఉన్నారు. అందులో వ్యవసాయ కార్మికులు 13.49 లక్షలు, వ్యవసాయేతర 8.2 లక్షలు. యువత ఆయా రంగాల్లో ముద్ర వేస్తున్నారు.

7 ఓం

ఈ గుర్తులో సర్వశక్తులు ఉన్నాయి.

● మనవద్ద నాలుగు విశ్వవిద్యాలయాలు, 30 ఇంజినీరింగ్, నాలుగు వైద్య కళాశాలలు, 29 డిగ్రీ కళాశాలలు, 19 వృత్తివిద్యా కళాశాలలు, 224 జూ..కళాశాలలు ఉన్నాయి. ప్రాథమిక విద్య నుంచి హైస్కూలు వరకు 6,135 బడులు ఉన్నాయి. ఇవన్నీ జ్ఞానాన్ని పెంచే ప్రాంగణాలే.. ఇక్కడి నుంచే సన్మార్గం దిశగా అడుగులు పడాలి.

8 గద

"బలం, విధేయత, ప్రేమ, భక్తికి ప్రతీక.."

● కక్షలు వీడి సామరస్యంగా సాగితే అంతా ప్రశాంతమే. కొందరు ఆక్రమణలకు, అక్రమ తవ్వకాలకు తెగబడడం సమస్యగా మారింది. ప్రేమానురాగాలు వెల్లివిరియాలని, శాంతియుత వాతావరణం నెలకొనాలన్నది అందరి ఆకాంక్ష.

9 హస్తాలు

అభాగ్యులకు అభయాన్ని ఇస్తాయి. చెడునూ నిర్మూలిస్తాయి. మనం గ్రహించాల్సింది ఇదే.

10 సింహం

శౌర్యానికి ప్రతీక. సందర్భంబట్టి ధైర్య, పరాక్రమాలను ప్రదర్శించాలి.

భక్తుల ఇక్కట్లపై కన్ను



సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని ఆలయం వద్ద పర్వదినాల్లో తీవ్ర రద్దీ ఉంటుంది. కమాండ్ కంట్రోల్ రూంలో సీసీ కెమెరాలను అధికారులు, సిబ్బంది పర్యవేక్షిస్తుంటారు. ఇకపై రాష్ట్ర సచివాలయంలో ఉన్న రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) ద్వారా కూడా అధికారులు కన్నేయనున్నారు. ఈ ఆలయంలోని సుమారు 250 సీసీ కెమెరాలను ఆర్టీజీఎస్‌తో అనుసంధానం చేశారు. ఉత్సవాలు, ఇతర రద్దీ వేళల్లో సచివాలయం నుంచి పర్యవేక్షణ ఉంటుంది. పిఠాపురం, సామర్లకోట, అంతర్వేది, వాడపల్లి ఆలయాల్లో సీసీ కెమెరాలు ఆర్టీజీఎస్‌తో సంధానం కానున్నాయి.

సలహాలకు బాక్సులు

అన్నవరం ఆలయంలోని అన్ని విభాగాల వద్ద ఫిర్యాదు పుస్తకాలను 2017లో ఏర్పాటు చేశారు. వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకునేవారు. 2020 తర్వాతి నుంచి వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సలహా బాక్సులు ఏర్పాటుచేయనుంది. వీటిపై ఈవో ఫోన్‌నంబరు, మెయిల్ చిరునామా ఇతర వివరాలు ఉంటాయి. రాష్ట్రస్థాయిలోనూ ప్రత్యేకంగా వాట్సాప్ నంబరును దేవాదాయశాఖ త్వరలోనే తీసుకురానుంది.

24 వరకు అభ్యంతరాల స్వీకరణ

రాజమహేంద్రవరం కలెక్టరేట్: అన్ని గ్రామ పంచాయతీలు, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, కొవ్వూరు, నిడదవోలు పురపాలక సంస్థల పరిధిలో సర్వే నిర్వహించి నివేదికల ఆధారంగా జిల్లాను మాన్యువల్ స్కావెంజర్లు, అపరిశుభ్ర మరుగుదొడ్లు లేనిదిగా ప్రకటించినట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. దీనిపై అభ్యంతరాలుంటే ఈ నెల 24లోగా సంబంధిత మున్సిపల్, మండల పరిషత్ అధికారుల ద్వారా రాజమహేంద్రవరంలోని జిల్లా సాంఘిక సంక్షేమం, సాధికారత అధికారి కార్యాలయంలో తెలియజేయాలని ఆమె కోరారు.

దరఖాస్తు దశలోనే.. ఒత్తిళ్లు

☛ 413 మద్యం దుకాణాలు.. 11,562 దరఖాస్తులు

☛ కొన్నిచోట్ల సిండికేట్ల మాయాజాలం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాజకీయ ఒత్తిళ్లు, సిండికేట్ల మాయాజాలం, ఎక్కడికక్కడ పైరవీలు.. మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తుల దశలోనే చక్రం తిప్పారు. ఆఖరిరోజైన శుక్రవారం ఒకటే హడావిడి. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఆగలేదు.. ఇంకొందరు నేతలు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా వ్యవహరించారు. కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో తక్కువ దరఖాస్తులు రావడమే ఇందుకు నిదర్శనం.

ఇదీ దరఖాస్తుల తీరు

జిల్లా	కేటాయించిన దుకాణాలు	దాఖలైన దరఖాస్తులు
కాకినాడ	155	3,204
అంబేడ్కర్ కోనసీమ	133	3,990
తూర్పుగోదావరి	125	4,368



కాకినాడ నార్త్ ఎక్సైజ్ స్టేషన్‌లో దరఖాస్తుదారుల సందడి

ఎక్కువ, తక్కువ ఎక్కడంటే..

తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 125 దుకాణాలకు 4,368 దరఖాస్తులొచ్చాయి. ఈ జిల్లాలో 34వ దుకాణానికి తక్కువగా 12 రాగా ఎక్కువగా 54వ దుకాణానికి 67 వచ్చాయి. ☛ కాకినాడ జిల్లాలో 155 దుకాణాలకు 3,204 దరఖాస్తులు రాగా, 67వ నంబరుకు తక్కువగా 10, ఎక్కువగా 132కు 43 దరఖాస్తులు వచ్చాయి. ☛ కోనసీమలో 133 దుకాణాలకు 3,990 దరఖాస్తులు వచ్చాయి. 122కు తక్కువగా 12, ఎక్కువగా 39వ నంబరు దుకాణానికి 53 వచ్చాయి.

రాజకీయ పైరవీలు

కొన్ని నియోజకవర్గాల్లో దరఖాస్తులు వేయకుండా అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో ప్రైవేటు మద్యం దుకాణాలు నిర్వహించి, వాటిని వైకాపా పాలనలో ప్రభుత్వ దుకాణాలకు అద్దెకిచ్చిన కొందరు వ్యాపారులు కూడా చక్రం తిప్పారు. ఇప్పుడు లైసెన్స్‌లు పొందినా, నిర్వహణకు అద్దె దుకాణాలు దొరక్కుండా.. దరఖాస్తులు వేయకుండా చేశారనే విమర్శలు ఉన్నాయి. దుకాణాలు కావాలంటే తమకు కొంత వాటా ఇవ్వాలంటూ, వారిని దారిలోకి తెచ్చుకుంటున్నారనే వాదన బలంగా ఉంది.

మూడు జిల్లాల పరిధిలో 413 దుకాణాలకు 11,562 దరఖాస్తులొచ్చాయి. ప్రభుత్వానికి రూ.230.42 కోట్ల మేర లైసెన్స్ ఫీజు కింద ఆదాయం సమకూరనుంది. శని, ఆదివారాలు దరఖాస్తులు పరిశీలిస్తారు. 14న కాకినాడ, కోనసీమ జిల్లాలకు కలెక్టరేట్లలో,

14న లాటరీ, 16న విక్రయాలు..

తూర్పుగోదావరి జిల్లాకు రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేస్తారు. సోమవారం ఉదయం 7 నుంచి ప్రక్రియ ప్రారంభిస్తారు. దరఖాస్తుదారులు ఎంట్రీ పాస్‌తో పాటు ఓటరు గుర్తింపుకార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్టు/బ్యాంకు పుస్తకం/ఆధార్/ ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉంటేనే అనుమతిస్తారు. 16 నుంచి కొత్త దుకాణాల్లో మద్యం విక్రయాలుంటాయి.

పట్టాల కనికట్టు.. రూ.కోట్లు హాంఫట్

అనపర్తి జగనన్న లేఔట్ అక్రమాలు బయటకు..

ఈనాడు, రాజమహేంద్రవరం: పేదలకు గూడు కల్పిస్తామని మాటలు చెప్పి భూసేకరణ పేరిట అనుచిత లబ్ధిపొందిన వైకాపా నాయకులు, వారితో అంటకాగిన అధికారుల బండారం వెలుగుచూస్తోంది. అనపర్తిలో లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చేందుకు సేకరించిన భూముల్లో ప్రాథమిక నిబంధనలూ పాటించలేదని, మార్కెట్ విలువకన్నా ఎకరాకు అదనంగా రూ.18 లక్షలు చెల్లించారని, అందులో సింహభాగం కొందరు వైకాపా నేతలకు ముట్టిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. సుమారు రూ.7.5 కోట్ల అక్రమాలు జరిగినట్లు చెబుతున్నారు . స్థలాలు చదును చేయకుండా, పట్టాలపై హద్దులు సైతం రాయకుండా ఎన్నికలకు ముందు హడావుడిగా పంపిణీ చేసిన వైనంపై డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి విచారణ చేపట్టారు.

భూసేకరణ, ప్లాట్లు వేశారిలా..

గ్రామం	విస్తీర్ణం (ఎకరాల్లో)	ప్లాట్లు
రామవరం	11.33	359
కుతుకులూరు	7.77	321
పిడపర్తి	3.64	105
పులగుర్త	20.02	824

నాలుగు గ్రామాలు.. 42.76 ఎకరాలు..

అనపర్తి మండలంలో పేదలకు ఇళ్లు ఇచ్చేందుకు పులగుర్త, పిడపర్తి, కుతుకులూరు, రామవరంలో 42.76 ఎకరాలు సేకరించారు. ఎకరా రూ.16 లక్షలు (పుస్తక విలువ) ఉండగా మార్కెట్ విలువ రూ.60 లక్షలు ఉంది. అయితే ఎకరా రూ.77 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు ధర నిర్ణయించి అప్పటి నాయకులు అనుచిత లబ్ధి పొందారని ప్రధాన ఆరోపణ. సేకరించిన భూములు చదును చేయలేదు. లేఔట్లు వేయకుండా 1600 మంది లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలపై హద్దులు లేవు. రాజకీయ లబ్ధి కోసం చేసిన ఈ పందేరంలో అప్పటి జిల్లా స్థాయి అధికారుల్లో కొందరి ప్రమేయం ఉంది. సుమారు రూ.7.5 కోట్లు మేర చేతులు మారినట్లు తెలుస్తోంది.



పులగుర్తలో సేకరించిన భూమి ఇలా..

బదిలీ అయిన అధికారి పర్యవేక్షణలో...

రంగంపేట ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేసే ఓ వ్యక్తి అనపర్తి వైకాపా నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తూ.. స్థానిక వీఆర్వోల ప్రమేయం లేకుండా రాత్రికిరాత్రి పట్టాలు సిద్ధం చేశారు. భూసేకరణలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఇటీవల గుర్తించారని సమాచారం. పలువురు వీఆర్వోలు సైతం తమ ప్రమేయం లేదని పేర్కొన్నట్లు తెలుస్తోంది. అవార్డు జారీ, వేరే మండలానికి చెందిన డీటీ ఇక్కడ పట్టాల పంపిణీలో కీలకంగా వ్యవహరించిన అంశంపై ఏం సమాధానం చెబుతారో చూడాలి.

బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందే..

అనపర్తి మండలంలో పేదలకు పట్టాలు ఇస్తామనే కారణంతో కొందరు వైకాపా నాయకులు, అప్పటి అధికారుల సహకారంతో అధిక ధరకు భూములు సేకరించి లబ్ధిపొందారు. దీనిపై గతంలోనే జిల్లా యంత్రాగానికి, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశా. సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు ప్రజలకు చెప్పడంతో పాటు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే, అనపర్తి



రైతుబజార్‌లో కౌంటర్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే, జేసీ

వంట నూనె ప్రత్యేక కౌంటర్ల ప్రారంభం

దేవీచౌక్(రాజమహేంద్రవరం): రాయితీపై వంటనూనెల విక్రయానికి జిల్లాలో ప్రత్యేక కౌంటర్లు పలుచోట్ల శుక్రవారం ప్రారంభించారు. రాజమహేంద్రవరంలోని ఎస్వీజీ మార్కెట్‌లో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నటరాజ్ థియేటర్ రైతుబజారులో ఆదిరెడ్డి శ్రీనివాస్, జేసీ చిన్నరాముడు ఈ ప్రత్యేక కౌంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంటనూనెల ధరలు బహిరంగ మార్కెట్లో పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం రాయితీపై అందిస్తోందని తెలిపారు. బహిరంగ మార్కెట్లో పామాయిల్ ప్యాకెట్ రూ.125, సన్‌ఫ్లవర్ రూ.138 ఉండగా.. ఈ ప్రత్యేక కౌంటర్ల ద్వారా రూ.110, రూ.124కే విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు.

రైసు మిల్లర్లు విధిగా నిబంధనలు పాటించాలి

చాగల్లు: పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని జేసీ పేర్కొన్నారు. చాగల్లులోని పలు రైసు మిల్లులను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిల్వల వివరాలు, ఇతర పత్రాలను పరిశీలించారు. రైసు మిల్లర్లు నియమ, నిబంధనలు తప్పక పాటించాలన్నారు.

భవానీ భక్తులకు విశ్రాంతి షెల్టర్లు

దానవాయిపేట, నల్లజర్ల: భవానీ మాలధారణతో జాతీయ రహదారిపై కాలినడకన విజయవాడకు వెళ్లే భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ సూచించారు. పాదయాత్రగా వెళ్తున్న భక్తులు పలుచోట్ల ప్రమాదాలకు గురవుతున్న తరుణంలో ఎస్పీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నిర్దేశించిన ప్రదేశాల్లోనే విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారి వెంబడి తాగునీరు, విశ్రాంతి షెల్టర్లు, అత్యవసర సమయాల్లో రోడ్డు సేఫ్టీ, హైవే మొబైల్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఏడీబీ రోడ్డు, కలవచర్ల కూడలి, దివాన్‌చెరువు జీరో పాయింట్, గామన్ వంతెన ప్రారంభం, కొవ్వూరు టోల్‌గేటు, దేవరపల్లి డైమండ్ కూడలి, అనంతపల్లి టోల్‌గేటు ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం షెల్టర్లు ఏర్పాటు చేశామన్నారు.



పోలీసులు ఏర్పాటు చేసిన షెల్టరులో భక్తులు

ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత

రాజానగరం, న్యూస్‌టుడే: ఆడపిల్లల సంరక్షణ మనందరిపై ఉన్న సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. రాజానగరం లోని ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలికల హక్కులను పురుషులతో సమానంగా పరిరక్షించే చర్యలు చేపట్టాలన్నారు. స్వేచ్ఛగా భావ వ్యక్తీకరణ చేయగలిగినప్పుడే స్త్రీలు సామాజికంగా ముందడుగు వేయగలరన్నారు. ప్రపంచ జ్ఞానం మొత్తం సెల్ ఫోన్లోనే ఉందన్న ఆమె.. దాన్ని మంచి మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. ఈ ప్రపంచంలో పిల్లలకు తల్లిదండ్రులకన్నా దగ్గర వారెవరూ ఉండరన్న కలెక్టర్.. తల్లిదండ్రులకు తెలియకుండా ఏం చేసినా అది తప్పేనన్నారు. పిల్లల మంచి భవిష్యత్తుకు అవసరమైన కొన్ని సూచనలు చేశారు. రాష్ట్ర బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు జె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. బాలికల హక్కులను కాపాడటం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా బాలికలు ప్రదర్శించిన అష్టలక్ష్మీ నృత్య ప్రదర్శన ఆకట్టుకోగా.. కార్యాలయ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. బేటీ బచావో - బేటీ పడావో గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి కె.విజయకుమారి, డీఎస్ఈఓ కె.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ దసరా శుభాకాంక్షలు

రాజమహేంద్రవరం కలెక్టరేట్: జిల్లా ప్రజలకు కలెక్టర్ పి.ప్రశాంతి దసరా శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో శరన్నవ రాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, విజయదశమి సందర్భంగా శక్తిస్వరూపిణి అయిన అమ్మవారి కృపాకటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.


బేటీ బచావో - బేటీ పడావో గోడ పత్రికను ప్రదర్శిస్తున్న కలెక్టర్ ప్రశాంతి తదితరులు

అప్పుల బాధతో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బలవన్మరణం

దానవాయిపేట(రాజమహేంద్రవరం): షేర్ మార్కెట్‌లో నష్టాలు రావడం.. తద్వారా అప్పుల బాధ భరించలేక ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన బొమ్మూరు పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కాశీ విశ్వనాథం వివరాల మేరకు.. తారకరామానగర్ ప్రాంతానికి చెందిన మల్లిన వీరవెంకట రవి(42) హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఐటీ మేనేజర్. లంగర్ హౌస్ ప్రాంతంలో భార్య పిల్లలతో నివాసముంటున్నారు. ఇతడికి తారకరామానగర్‌లో ఓ సొంత ఇల్లు ఉంది. స్వగ్రామానికి వెళ్లి ఇంటిని చూసి వస్తానని కుటుంబీకులతో చెప్పి ఈ నెల ఏడున రాజమహేంద్రవరం వచ్చారు. అతడు శుక్రవారం ఇంట్లో ఉరేసుకుని ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. షేర్ మార్కెట్‌లో అధిక మొత్తంలో నష్టాలు రావడంతో భర్త అప్పుల పాలైనట్లు రవి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

AGRI BUSINESS

POULTRY

VSAP De oiled rice bran (DOB) పౌల్ట్రీ ఫీడ్ 13,500/టన్నుకు అందుబాటులో ఉంది. సంప్రదించండి: 9246524659

AUTO

VEHICLES FOR SALE

2017 మోడల్ (August) Toyota Fortuner, High-end మోడల్, ఆటోమేటిక్, బండి నెంబర్: AP05 EC 1111, వైట్ కలర్, షోరూమ్ మెయింటెనెన్స్ కారు అమ్మకమునకు కలదు. ✆ 94418 15973, 93951 33359.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

WANTED DEALERS AND DISTRIBUTORS
BHARAT ASSAM TEA వారి దసరా శుభాకాంక్షలు
Bharat Premium Gold Tea / Bharat Dust Tea
SP AGENCIES
Cell: 98661 44985, 79815 30158

FINANCIAL SERVICES

మీకు అవసరమైన అన్ని రకముల లోన్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలోనైనా ఎక్కడైనా లోన్స్ ఇప్పించబడును మరియు లోన్స్ ఇప్పించుటకు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. సంప్ర॥ శ్రీ సంతోషిమాత లోన్స్ కన్సల్టింగ్ సర్వీసెస్, చిన్నబజార్ రోడ్, కత్తెరవీధి జం॥, శ్రీకాకుళం. ✆ 9701157111, 9063568887.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్సులు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడిభాగాలు. కీయరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PERSONAL INTEREST COURSES

GST and Accounts free demo Experienced Facultiesతో ఇవ్వబడును. Interest ఉన్నవారు సంప్ర: KR Tech Solutions. Cell: 82477 17876.

PEOPLE CARE

విష్ణుప్రియ హోమ్‌కేర్ సర్వీస్ - రిలయన్స్ బంక్ వెనుక భీమవరం. పెద్ద వయస్సు వారికి, బెడ్ మీద ఉన్న పేషెంట్లకు సేవాభావంతో పనిచేయుటకు, బేబీ కేర్, వంటపని నమ్మకం కలిగిన వర్కర్స్ పంపగలము. ✆ 77939 85552, 95730 63504.

EENADU for Advertisement Contact: **8008597607**

REAL ESTATE

GENERAL

కమర్షియల్ స్థలములు అమ్మకం. రాజమండ్రి కార్పొరేషన్ పరిధిలో కోలమూరు ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి చేర్చి 176 చ॥గ॥, 323 చ॥గ॥, 800 చ॥గ॥ల స్థలములు అమ్మకం. ✆ 90003 39911.

కంటైనర్ హౌస్ 40x8 కొలతలు ఇంటీరియర్ Ready to Use అన్ని వసతులు కలది అమ్మకానికి కలదు. Contact: 93463 35296, 93475 67631.

ఫ్లాష్ ఫ్లాష్... కాకినాడ సరౌండింగ్‌లో అతితక్కువ బడ్జెట్ నుండి మూడు కోట్ల బడ్జెట్ వరకు సైట్లు, ఇండిపెండెంట్ హౌస్‌లు మరియు అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ సైట్లు మరియు షాప్‌లు, బిల్డింగ్లు, వ్యవసాయ భూమి అమ్మకమునకు కలవు. & (తెలంగాణలో కూడా ఎక్కడైనా సైట్లు కావాలంటే సంప్రదించండి). ✆ 62814 50538/ 99899 30884.

FLAT FOR SALE

AMALAPURAM

అమలాపురం పట్టణం, బూపయ్యఅగ్రహారం దగ్గర తూర్పు & ఉత్తరం facing 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 92 46 69 33 87, 98 48 99 29 41.

FLATS FOR SALE Amalapuram 2BHK East Facing Flats Ready to Occupy with 100%Vasthu, 100' Road Facing Building. SBI Approved RERA Project. Cont: 80196 00487

KAKINADA CITY

2 BHK Luxury Flats Ready to Occupy, No GST. Near to Subhanikethan School, Trust Hospital, Sarpavaram, Kakinada. ✆ 97010 01555, 89773 11112.

★**కాకినాడ సిటీలో** 2 BHK/ 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ - రమణయ్యపేట 80 అడుగుల మెయిన్‌రోడ్ (శ్రీ గ్యాస్ ఏజెన్సీ రోడ్) & విద్యుత్‌నగర్, సురేష్‌నగర్, Opp: APSP. ✆+91 94937 41669.★

కాకినాడ, అశ్రమ్ పబ్లిక్ స్కూల్ Opp కిరిటీస్ ఎలైట్ న్యూ అపార్ట్‌మెంట్‌లో 5th ఫ్లోర్ ఫ్లాట్ నెం.402, 3 BHK అమ్మకానికి కలదు. కార్ పార్కింగ్ కలదు. ✆ 99488 93339.

Kkd, మధురానగర్, గోకులం దగ్గర, KSN AVE నందు న్యూ 3 HK, E/F లగ్జరీ ఫ్లాట్స్ 1450 sft, Rs.4,500/- sft, SBI, HDFC, ICICI లోన్ సౌకర్యం, RERA Approved ✆ 99890 95505, 86886 50420..

★★★**కాకినాడలో** 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ కేవలం 55 లక్షలకే ★ APSP దగ్గరలో KAUDAలో Plots గజం 14,900 మాత్రమే ★ బ్యాంక్ లోన్ కలదు. ★ 97044 25384 ★

కాకినాడ, FCI కాలనీ, రమణయ్యపేట లైఫ్‌లైన్ హాస్పిటల్ దగ్గర 3 BHK N/F & S/F అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ క్వాలిటీ కన్‌స్ట్రక్షన్‌తో అన్ని వసతులతో, అందుబాటు ధరకే అమ్మబడును. ✆ 92474 61155, 84990 95062.

2 & 3 లగ్జరీ ఫ్లాట్స్ - 3 మాత్రమే కలవు. కాకినాడ, బాలాజీచెరువు సెంటర్. పిండిప్రోలు వారి వీధి, కాటూరి రెసిడెన్సీ నందు క్వాలిటీ కన్‌స్ట్రక్షన్‌తో అందుబాటు ధరకే అమ్మకం. రెడీ టు ఆక్యుపై. ✆ 98480 47799.

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం. 6, వలసపాకల మెయిన్‌రోడ్‌కి చేర్చి E/F స్థలంలో కట్టిన తూర్పు, పడమర ఫేసింగ్ గల 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలదు. (రెడీ టు ఆక్యుపై). ✆ 90322 01223, 99489 44474.

కాకినాడ, కొండయ్యపాలెం, కొత్త బ్రిడ్జి మిలటరీ రోడ్‌కి దగ్గరలో 2000 sft ఇండివిడ్యువల్ 1st ఫ్లోర్ ఫ్లాట్ అమ్మబడును. తూర్పుఫేసింగ్ 3 BHK సంప్ర: సాయిబాబా, 99899 41785.

రెడీ టు ఆక్యుపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft. ఈస్ట్ & సౌత్ ఫేసింగ్, సెమి డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Cont: 99890 32029, 96403 29999.

FLAT FOR SALE కాకినాడ, జనచైతన్యనగర్‌లో అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. 98498 85379 94906 04074

KAKINADA RURAL

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.6 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. (రెడీ టు ఆక్యుపై). ✆ 93973 22233.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, మోరంపూడి, గణేష్‌నగర్‌లో 2018లో కన్‌స్ట్రక్షన్ చేసిన అపార్ట్‌మెంట్‌లో 2 BHK East & West ఫేసింగ్ Flats 1050 sftతో 32 లక్షలకే అమ్మకం. ✆ 98850 81813.

దసరా ఆఫర్. 5 గ్రా.ల గోల్డ్ ఫ్రీ. రాజమండ్రిలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న లగ్జరీ Flats Sft. 2,900/- నుండి 5,600/-, ఓపెన్ ప్లాట్స్ గజం 6,000 నుండి 28,000 వరకు. ✆ 89889 84333.

FLAT FOR SALE రాజమండ్రి, మోరంపూడి జంక్షన్, హనుమాన్ నగర్ నందు "చైతన్య హైట్స్" లగ్జరీ గ్రూప్ హౌస్‌నందు 1240 sft. గల 2 BHK, E/F ఫ్లాట్స్ 101 & 401 అమ్మబడును. Ready to Occupy. Cont: 98482 66405

RAJAMAHENDRAVARAM RURAL

Rjy, కొంతమూరు-కాతేరు రోడ్‌లో బసమ్మ కాలనీ మెయిన్‌రోడ్‌కు చేర్చి 2 BHK, W/F, 1200 Sft. & N/E, 1100 Sft., & N/F, 1100 Sft. ఫ్లాట్స్ అమ్మబడును. Sft. 2,499/-. రెడీ టు ఆక్యుపై. ✆ 92213 34455.

GENERAL

3BHK W/F Flat, 2nd Floor, near (Old Mahalakshmi Temple), RJY for sale, Puja, Car prkg, Mod. Kitchen, Cont: 9849431113. No Brokers please.

2BHK Flat - 1200 Sft W/F, 5th Floor B-506 in BRK Royal City; Opp: East Railway Station; Rajahmundry is for Sale. Ph: 96428 00058.

ఫ్లాట్ అమ్మకం రాజానగరం మండలం, దివాన్ చెరువు గ్రామ పంచాయితీ, చంద్రిక విలాసని ప్రాజెక్ట్, నటభైరవి అపార్ట్‌మెంట్‌లో 8వ బ్లాక్ క్రింది అంతస్తు నందు 1200 చ॥అ॥ల పరిధిలో గల ఫ్లాట్ నెం.801 మరియు 4వ బ్లాక్ లోని క్రింది అంతస్తు నందు 985 చ॥అ॥ల పరిధిలో గల ఫ్లాట్ నెం.401 బ్యాంక్ వేలం ద్వారా అమ్మకం. 79951 98451 80994 44378

RJY, J.N.రోడ్, వెంకటేశ్వరనగర్, రక్షిత గ్రాండ్ హోటల్ దగ్గరలో రెడీ టు ఆక్యుపై 3 BHK, 1525 Sft, E/W ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మబడును. Cont: 93919 11999, 83745 67777.

రాజమండ్రి వెంకటేశ్వర నగర్, మహాలక్ష్మి గుడి వీధి, సుక్షేత్ర పార్క్‌లేన్ అపార్ట్మెంట్ గ్రౌండ్‌ఫ్లోర్ నందు 2140 చ॥అ॥ల నార్త్ ఫేసింగ్ ఫ్లాట్ 2 కార్ పార్కింగ్స్‌తో, జిమ్, ఫంక్షన్‌హాల్ వంటి సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. ✆ 84979 68999.

FLAT, PLOT FOR SALE రాజమండ్రి నుండి ధవళేశ్వరం వెళ్ళేరోడ్డులో హైవేకి దగ్గరగా 3సం॥ల పాతది, 2BHK FLAT 1100 SFT, 2nd ఫ్లోర్ (60L) మరియు కోరుకొండలో DTCP అప్రూవ్డ్ 200 చ॥గ॥ల N/W కార్నర్ స్థలం (20L) అమ్మకమునకు కలవు. 9666 182 301

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, కొవ్వాడ, సత్యనివాస్ కాలనీలో 207 చ॥గ॥ల W/F 2 ఫ్లోర్స్ బిల్డింగ్ & మెహర్‌నగర్‌లో GPT ఎదురు రోడ్‌లో 136 చ॥గ॥లలో E/F డ్యూప్లెక్స్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 76600 90990.

కాకినాడ, భానుగుడి శ్రీరామనగర్, కాపుల వారి వీధిలో ఇండివిడ్యువల్ హౌస్ 220 చ॥గ॥లో గ్రౌండ్ ఫ్లోర్, 1 & 2 ఫ్లోర్, ఫ్లోర్‌కి 2 పోర్షన్స్ చొప్పున మొత్తం 6 2BHK పోర్షన్లు అమ్మబడును. ✆ 92466 93388.

KAKINADA RURAL

కాకినాడ, సర్పవరం జం. దగ్గరగా ప్రకృతి ఆశ్రమం - రమణయ్యపేట రోడ్డులో చాకో గార్డెన్స్‌లో సౌత్ వెస్ట్ 280 గజాల స్థలంలో గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ సెమి కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 98667 84571.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి J.N.రోడ్ దగ్గరలో N/F, (G-2) 3 ఫ్లోర్స్, మున్సిపల్ అప్రూవ్డ్, అందమైన బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Contact Cell: 86 39 86 81 73.

RJY, రైల్వేస్టేషన్ దగ్గర ధవళేశ్వరం లక్ష్మీనరసింహనగర్‌లో E/N కార్నర్ 110 చ॥గ॥ల్లో G+1 న్యూ బిల్డింగ్, 90 చ॥గ॥ల్లో G+1 న్యూ బిల్డింగ్ అమ్మబడును. Cell: 91335 45699, 99510 29946.

రాజమండ్రి పెల్టన్ హోటల్ దగ్గర ఈస్ట్ ఫేసింగ్ 124 చదరపు గజాలు 3 ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 77996 21242/ 70755 53377.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటువంటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

RAJAMAHENDRAVARAM RURAL

కడియం హైస్కూల్ వెనుక 156 చ॥గ॥లలో N/F ఇండివిడ్యువల్ 2bhk న్యూ హౌస్‌లు.. 2, గృహ ప్రవేశానికి రెడీగా ఉన్నవి అమ్మబడును. 80% లోన్ సౌకర్యం. సెల్: 87909 87737, 72729 38888.

RAJANAGARAM

BUILDINGS FOR SALE రాజానగరం సాక్షి ఆఫీసు దగ్గరలో అతితక్కువ రేట్లలో 18 లక్షల నుండి 36 లక్షల వరకు గృహప్రవేశమునకు రెడీగా ఉన్న ఇండ్లు అమ్మకమునకు కలవు. G+1 or డూప్లెక్స్ E/F బిల్డింగ్స్ రూ.41.99 లక్షలు మాత్రమే. 98481 85515 98484 58424

GENERAL

RJY, Konthamuru W/F 92, Kolamuru E/F 183, E/F 145, N/F 145 Sq. Y. GUDA Approved Individual Builds. & Car Parking Reacy for Sale. ✆ 97051 07150/ 91338 07442.

పిఠాపురం, మాధవపురం రోడ్డులో BSNL Office దగ్గర 6 సెంట్ల భూమిలో నిర్మించిన గ్రూప్‌హౌస్‌లో 7 Portions 2 BHK 2 Houses, 1 BHK 5 Houses అమ్మకమునకు కలదు. అద్దె ఆదాయం నెలకు 30 వేలు వస్తుంది. Cont: ✆ 91 33 58 01 00, 70 75 75 88 86.

రాజమండ్రిలో RUDA Layoutలో 150 చ॥గ॥, 2 BHK ఇల్లు కేవలం 33 లక్షలు ★ ★ ★ కొవ్వూరు ఊరులో Ruda Layoutలో గజం 9999/-, 90% బ్యాంకు లోన్ సదుపాయం కలదు. ✆ 94913 17063.

కాకినాడ రాయుడుపాలెం, శ్రీరామ్‌నగర్, రోడ్ నెం.3, డోర్ నెం.2-13/2, 156 చ॥గ॥లలో G+1 W/F ఇండిపెండెంట్ బిల్డింగ్ అన్ని వసతులతో అమ్మకంనకు కలదు. PH: 9014722455, 9391866665.

ధవళేశ్వరం, రాజమండ్రి రూరల్, గొల్లవీధిలో 90 చ॥గ॥ల W/F గ్రౌండ్ ఫ్లోర్ & 1 ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకం. జి.ఎస్.మూర్తి. సెల్: 95732 50907.

LAND FOR SALE

KAKINADA RURAL

కాకినాడ నుండి జగ్గంపేట మెయిన్‌రోడ్డుని ఆనుకొని కాట్రావులపల్లి గ్రామం నందు 3 ఎకరముల 15 సెంట్ల మెరక భూమి అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99633 24555.

MANDAPETA

మండపేటలో 80 అ॥ల రోడ్‌కి చేర్చి ఈస్ట్ ఫేసింగ్ 1 ఎకరం 20 సెంట్లు పొలం కళ్యాణ మండపాలకి, కమర్షియల్ బిజినెస్‌కి ఉపయోగపడేది మరియు 6 సెంట్లు స్థలం అమ్మకం. సెల్: 96521 70553.

RAJANAGARAM

2 ఎకరాల 80 సెంట్ల పొలం అమ్మబడును. పుణ్యక్షేత్రం దగ్గర G.ఎర్రపాలెం గ్రామంలో నర్సరీ ప్రక్కన పొలం ✆ 96666 68598.

రాజమండ్రి దగ్గర శ్రీకృష్ణపట్నంలో ఫలములు కలిగిన 50 సెంట్లు తోట & 19 సెంట్లు తోట అమ్మకం. ✆ 73311 24579.

RAMACHANDRAPURAM

రామచంద్రపురం మండలం, వెల్ల గ్రామంలో రెండు ఎకరముల సాగు భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 96184 10000.

GENERAL

తూ॥గో॥జిల్లా రంగంపేట మండలం మర్రిపూడి గ్రామ పరిధిలో 18 ఎకరములు ఆదాయం వస్తున్న పామాయిల్ తోట 3 బోర్లు, డ్రిప్ సౌకర్యము గల భూమి అమ్మకము. Cont: 95531 15350.

తూ॥గో॥జిల్లా నల్లజర్ల మం॥ పోతవరం గ్రామంలో 4 ఎ॥ 80 సెం॥ లేత పామాయిల్ భూమి & కొయ్యలగూడెం మం॥ పొంగుటూరులో కొయ్యలగూడెం రోడ్‌ను ఆనుకొని 2 ఎ॥ 09 సెం॥ కొబ్బరితోట అమ్మకము. Cont: 98494 38306.

తుని దగ్గర 45 ఎకరాలు పామాయిల్ మొక్కలు పొలం ఎకరం 21L. జగ్గంపేట దగ్గరలో D-ఫార్మ్ ల్యాండ్ 60 Ac & 20 Acలు 17 లక్షలు ఎకరా. కొత్తగా నిర్మాణం అవ్వబోతున్న మా అపార్ట్‌మెంట్స్ 1 BHK 18L & 2 BHK 42L. రాజమండ్రి సిటీ, అమలాపురం టౌన్, భీమవరం టౌన్, తణుకు టౌన్. రాగాస్ బిల్డర్స్, Rjy. 95733 53388, 93462 36485.

పొలం అమ్మకం: రామచంద్రపురంనకు 9 కి.మీ., వేకంగికి 10 కి.మీ., మండపేటకు 22 కి.మీ., యానాంకు 22 కి.మీ., కాకినాడకు 24 కి.మీ. దగ్గరగా 8 ఎకరములు ఏకప్రతి పొలం అమ్మకమునకు కలదు. ✆ 98481 33799.

తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్ల తోట అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 94401 83778.

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం నుండి అట్లపాడు వెళ్లేరోడ్‌లో 1.32 1/2 ఎకరం మరియు తాడేపల్లిగూడెం మండలం, ఆరుళ్ళ గ్రామంలో మరంపల్లి రైల్వేగేట్ దగ్గర 1 ఎకరం 1 సెంటు మరియు 26 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకం. ✆ 96763 66695.

PLOT FOR SALE

AMALAPURAM

అమలాపురం, పేరూరుపేట, Y.జంక్షన్‌లో అల్లవరం రోడ్లో ఐదున్నర సెంట్లు స్థలం అమ్మకంకు కలదు. Contact: 98495 66647, 77020 97293.

KAKINADA CITY

కాకినాడ, బాలాత్రిపుర సుందరి గుడి ప్రక్కన 111 చ॥గ॥ల (46.6'x21.6') తూర్పు ఫేసింగ్ స్థలం పోష్ లొకాలిటీ నందు క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. ✆ 80742 34457, 94371 09558.

కాకినాడ దగ్గర, మాధవపట్నం బ్రిడ్జి దగ్గరలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి ఎదురు వీధిలో 223 చ॥గ॥ (33x60) N/F, W/F స్థలములు అమ్మకం. ✆ 97044 24777, 91542 28777.

కాకినాడ, గాంధీనగర్, అయ్యర్ హోటల్ ప్రక్క వీధిలో 30x51 (170 గ॥లు) కొలతలు గల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 98486 91545, 94927 76409.

KAKINADA RURAL

కాకినాడ స్మార్ట్‌సిటీ పెనుగుదురు వంతెన దగ్గర, సంధ్య ఫిజియోథెరపి కాలేజీ ఎదురుగా 6 ఎకరాల న్యూ వెంచర్‌లో KAUDA అప్రూవ్డ్ లేఅవుట్‌లో ఇండ్ల స్థలములు అమ్మకం (డ్రైనేజి, కరెంట్, 40 అ॥ల రోడ్లు, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, వాటర్ పైప్‌లైన్ సౌకర్యాలతో) ✆ 73998 99799, 95532 44452.

మాధవపట్నం-రామేశ్వరం 60 అ॥రోడ్డుకి చేర్చి (కొత్త బైపాస్‌కు 0.5 Kmలో) 343 గజాల పడమర ఫేసింగ్ స్థలం అమ్మబడును. ✆ 98667 84571, 90597 31168.

కాకినాడ, వాకలపూడి, రామకృష్ణనగర్ రోడ్డు నెంబర్-7, సిమెంట్ రోడ్డు 30 అడుగులు, W/F 240 చ॥గ॥ (36x60) 1 గజం 13,000. లోన్ సదుపాయం కలదు. ✆ 89788 73030/ 63019 88983.

దసరా శుభాకాంక్షలతో అతితక్కువ ధరలకే పండూరు నందు ఇంటి స్థలములు & వాకలపూడి నందు W/F 304 చ॥గ॥ స్థలము, W/F న్యూ బిల్డింగ్ అమ్మకమునకు కలవు. ✆ 80746 49433.

Kakinada Smart Cityకి అతిదగ్గరలో ADB రోడ్ Jewel City Phase-1 East Face Plot No.262, 161.33 చ॥గ॥ (33x44) స్థలం అమ్మకమునకు కలదు. ✆ 76758 73266, 94924 34970.

PEDDAPURAM

సామర్లకోట బళ్ళ మార్కెట్ ప్రాంతంలో డోర్ నెం.6-8-42, పునుగువారి వీధిలో 17000 చ॥గ॥ ఖాళీస్థలం అమ్మకమునకు ఉన్నది. ఆసక్తిగలవారు క్రింద నెంబరుకు సంప్రదించగలరు. ✆ 99896 91968.

RAJAMAHENDRAVARAM CITY

Hyd Future City HMDA/ DTCP & RERA Approved Srisailam & Sagar & Vijayawada Highway facing plots available ✆ 96661 82301.

కమర్షియల్ స్థలం అమ్మకము. రాజమండ్రి మెయిన్‌బజార్, టౌన్‌హాల్ రోడ్‌లో, శోభా హోటల్ షాపీ ఎదురుగా సుమారు 250 చ॥గ॥, 30 అడుగుల మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో. Cont: ✆ 98483 76343.

రాజమండ్రి ప్రైమ్ ఏరియాలో హోటల్ పెల్టాన్ దగ్గరలో 655 గ॥, మోరంపూడి గౌడన్ లేఔట్‌లో 150 గ॥ అమ్మబడును/ డెవలప్‌మెంట్‌కి ఇవ్వబడును. డైరెక్ట్ పార్టీ సం: 88970 50728.

రాజమండ్రి పేపర్‌మిల్ డాటాక మల్లయ్యపేట దగ్గర ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక 258 చ॥గ॥ల స్థలం అమ్మబడును. ✆ 83320 05084, 90000 54334.

RAJAMAHENDRAVARAM RURAL

కోరుకొండలో ఇల్లు కట్టుకొనుటకు రెడీగా ఈస్ట్‌ఫేసింగ్ ప్లాట్స్ కలవు. 140 గజాల స్థలం 10 లక్షలు మాత్రమే. కరెంటు, వాటర్, డ్రైనేజీ 40 అడుగుల రోడ్ కలదు. ✆ 9493222215.

రాజమండ్రి రూరల్, రాజవోలులో కమర్షియల్‌గా ఉపయోగపడే 3 సెంట్లు స్థలము తూర్పు ఫేసింగ్ అమ్మబడును. ✆ 95154 11588.

RJY, కొంతమూరు పప్పుల మిల్లు పక్కన 800 చ॥గ॥ల 3 బిట్లు మెయిన్‌రోడ్‌కి చేర్చి మొదట వీధిలో అమ్మకమునకు లేదా డెవలప్‌మెంట్‌కి కలవు. (నో బ్రోకర్స్). Cont: 98858 55889.

RAJANAGARAM

DTCP Plots Sale at ADB రోడ్, Near ADB Road, Elakolanu. ★ E/F Buildings Sale at ADB Road Facing Venture, Rajanagaram, Rajahmundry. ✆ 96408 99117.

TUNI

తునిలో GNT రోడ్డుకు 100 అ॥ రోడ్డు ఆనుకొని ఉన్న 1000 చ॥గ॥ కమర్షియల్ స్థలం హోటల్స్, హాస్పిటల్స్‌కు అనువైనది అమ్మబడును. Cont: ✆ 92478 78730, 929200 8889.

GENERAL

Ramanayyapeta Bote Club back side South Facing 996 Sq.Y for sale at Kakinada Town. Cont : 9502888549, 9440576925.

*** **దసరా** 5 డేస్ ఆఫర్, 3 లక్షలకే విశాఖపట్నం మున్సిపాలిటీ వార్డులో ఇళ్ళు కట్టుకునేలా స్థలం, EMI కలదు. ✆ 7386414017, 7093632399.

నిడదవోలు- పాటిమీద మజీద్ ఖాన్ స్ట్రీట్‌లో ఇళ్ళ మధ్య బిల్డింగ్, షెడ్ నెలకు రూ.8,500/- అద్దె వస్తున్న, 192 చ॥గ॥లలోని స్థలము అమ్మబడును. Contact: 95021 74273.

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం నుండి D.ముప్పవరం రోడ్డునకు చేర్చి నందిబొమ్మ దగ్గర 177.5 చ॥గ॥ స్థలం అమ్మకము. ✆ 96763 66695.

నిడదవోలు, గాంధీనగర్ లయన్స్ కంటి ఆసుపత్రి రోడ్ సూర్య రెసిడెన్సీ నందు డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ E/F 1st Floor అమ్మకమునకు కలదు. Contact No. 94410 37735.

RJY-కొంతమూరు, రాజరాజేశ్వరి గుడి దగ్గరలో E/F 120, S&W కార్నర్ 110 చ॥గ॥ రెసిడెన్షియల్ ఏరియాలో స్థలములు అమ్మకం. Cell: 93916 28686/ 80191 32688.

PLOT FOR SALE Located in Penuguduru Village. 3rd Bit to Kakinada Main Road. 940 Sq.Yards. Contact: 94402 66478

WANTED

GENERAL

Wanted Site of 400 to 600 SqYds in and Around Prakash Nagar / Dhanavaipeta / Rajahmundry at Low Cost Educational Institution. ✆ 9491606933, 8331888327.

TO LET

Spacious 3BHK Flat for Rent. West Face- 3rd Floor, Ganga Bhavani Apt, Lalitha Nagar 4th Street, Rajahmundry. Lift & Car Parking Available. ✆ 9849245746.

రాజమండ్రి J.N.రోడ్, వాకర్స్‌రోడ్, 1వ వీధి, JMK రెసిడెన్సీలో అద్దెకు 3 BHK Luxury ఫ్లాట్, W/F, 1st ఫ్లోర్, పూజ గది, లిఫ్ట్, జనరేటర్, మున్సిపల్ వాటర్. Cont: 93955 32032.

COMMERCIAL

కమర్షియల్‌గా అద్దెకు. మెయిన్ బజార్ టౌన్ హాల్ రోడ్‌లో, Opp శోభా హోటల్ షాపీ, 2 రోడ్స్ కార్నర్‌లో 1st ఫ్లోర్ 2200 Sft. కలిపి/ విడిగా గానీ. 65000/-. Cont: 91484 52699, 98483 76343.

ముమ్మిడివరం, కొమ్మనపల్లి ★హైవే ఫేసింగ్ ★ కమర్షియల్ బిల్డింగ్ బ్యాంకులకు, హాస్పిటల్, ఆఫీసులకు, సెల్ టవర్లకు, హోర్డింగులకు అద్దెకు కలదు. ✆ 98487 23316.

రాజమండ్రి SVG మార్కెట్ Complex, Opp. RTC Bus Complex, 900 Sq. Ft. (1st Floor), 450 Sq. Ft. (Grd. Floor) షాపులు అద్దెకు కలవు. Contact: 94415 94134.

Rjy కోటిపల్లి బస్టాండ్, శివాలయం వీధిలో గ్రౌండ్ ఫ్లోర్ 1100 చ॥గల బిల్డింగ్ బ్యాంకులు, బ్రాండెడ్ వ్యాపార సంస్థలు, సెలూన్, ఫైనాన్స్ కంపెనీలకు షోరూం అద్దెకు ఇవ్వబడును. ✆ 85550 24996.

రాజమండ్రి, దానవాయిపేట, చిన్నగాంధీ బొమ్మ వీధిలో 1st ఫ్లోర్ సుమారు 1700 Sft. బ్యాంకులకు, ఆఫీసులకు అనువుగా పార్కింగ్‌తో అద్దెకు కలదు. Cont: 93932 22082.

JOBS

Wanted General Manager Operations Manager Good Packages available send CV or Contact: 7032661722.

Required Computer Operator with MS Office knowledge to work in a Distribution Firm in Rajahmundry. Cont: 9 am to 6 pm, ✆ 95507 32122.

Wanted Qualified MBA Graduates for Manager Posts, Operation Theatre Assistants, Sales Manager, Pharmacist, Security Guard in Rajahmundry. ✆ 70130 90264.

మా బ్యాంకింగ్ రిటైల్ Asst. లో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్- 20, టెలికాలర్స్- 30, ప్రాసెసింగ్ మేనేజర్స్- 20, బ్రాంచి మేనేజర్స్- 5, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ వ॥ 23 సం॥లోపు M/F కావలెను. జీతం: 20K-30K, భోజన, వసతి కలదు. ఫోన్ 8639843342.

లేడీ కంప్యూటర్/ ఆఫీసు అసిస్టెంట్ కావలెను. రామకృష్ణ ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రై. లి. నందు ఇంగ్లీషు డ్రాఫ్టింగ్ చేయగల 3 సం॥లు ఆఫీసు అనుభవం గల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. (వివాహిత స్త్రీలకు ప్రాధాన్యము). Qul: B.Tech/ BCA/ Polytechnic DCCP. సం: Opp. బోట్‌క్లబ్, కాకినాడ-3, Email id: rkelecworks2003@yahoo.co.in

శ్రీ గిరిధారి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్-2 (Tally), మార్కెటింగ్ మేనేజర్స్-2 మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-5 కావలెను. Ph: 80991 91919.

సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారికి సేవచేయుటకు, ఇంటి/ వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/ పు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

Hyd లో పనిచేయడానికి వెజ్/ నాన్‌వెజ్ మాస్టర్లు (జీ: 25 వేలు) కటింగ్ మాస్టర్ (జీ: 15 వేలు) హెల్పర్లు భార్యాభర్తలు (జీ: 23 వేలు) కావలెను. ఫ్రీ రూం, భోజనం. మైథిలీ క్యాటరింగ్. 9493931224, 7386951320.

కాకినాడలో కల్పన మిల్క్ షేక్ జ్యూస్ & టీ సెంటర్ నందు "క్యాషియర్" & పార్ట్/ ఫుల్‌టైమ్ పనిచేయుటకు యువతి, యువకులు కావలెను. కల్పన సెంటర్, సినిమా రోడ్. ✆ 93912 36199.

హరేకృష్ణ హోంకేర్. విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్‌ను / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. ✆ 96405 28899, 96406 48899.

RJY, ఇన్నీసుపేట, విష్ణు గ్రాండ్ లాడ్జి నందు పనిచేయుటకు మేనేజర్స్ (12 వేలు), రూమ్ బోయ్స్ (10 వేలు) కావలెను. 12 గం॥ డ్యూటీ, హిందీ, ఇంగ్లీషు తెలిసిన రిటైర్ అయిన వారికి ప్రాధాన్యత. సం: 63018 88843.

రాజు న్యూరో హాస్పిటల్, రాజమండ్రి నందు పనిచేయుటకు ★ 2D ECHO టెక్నీషియన్-1 ★ నర్సింగ్ స్టాఫ్-3, ★ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్-2 కావలెను. ✆ 98853 96111.

వైజాగ్ లేడీస్ హాస్టల్ నందు వంట పని చేయుటకు వంట పనివారు ఫ్యామిలి గాని, విడిగా గాని కావలెను. (ఆల్‌రౌండర్) మరియు హాస్టల్ వార్డెన్ కావలెను. Cont: 94934 90100.

రాజమండ్రి మరియు తణుకు ఏరియాలలో ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన Collection Executives కావలెను. Contact No. 81219 70939, 78160 77337.

WANTED A Well Noted Service Organisation requires **CHIEF MANAGERS, MANAGERS** Prefer: 35+ M/F, Rtd/ Working, Govt. / Private Sector. Salary + Incentives T&C Apply. C.V.SATYANARAYANA District Forest Officer (Rtd.) D.No.80-03-01/5, J.N.Road, RJY 94411 23957 70936 59282

రాజమండ్రిలో గల కోస్టల్ కార్డియాక్ & మెటర్నిటి సెంటర్ (Dr. బొమ్మిరెడ్డి సుధ గారు) హాస్పిటల్, దానవాయిపేట నందు పనిచేయుటకు అనుభవం గల ANM, GNM, గైనిక్ నర్సులు కావలెను. Ph. No. 0883-2441133/ 98668 41423.

RJY, KKDలలో ప్రముఖ టాయ్స్ షోరూం నందు టాయ్స్ రిపేరు చేయుటకు ITI ఎలక్ట్రానిక్స్ గల టెక్నీషియన్స్ కావలెను. (పార్ట్/ ఫుల్ టైం). Cont: ✆ 91820 02048.

KKD, RJY ప్రముఖ టాయ్స్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్‌బాయ్స్, క్యాషియర్స్, మేనేజర్స్ (F) కావలెను. ✆ 70751 84555.

ACCOUNTING

సీనియర్ అకౌంటెంట్ దగ్గర వర్క్ చేయుటకు అసిస్టెంట్ అకౌంటెంట్స్ కావలెను. Qlf: డిగ్రీ & టాలీ, కంప్యూటర్ బేసిక్ నాలెడ్జి. రాజమండ్రి లోకల్‌లో ఉన్న ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. ✆ 99664 38377.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5.25 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

పండగ వేళ.. స్టైల్ దండిగా!



కుర్రకారంటే.. సొగసరులు, సొగ్గాళ్లు... వాళ్ల స్టైల్‌కి మరిన్ని మెరుపులద్దే సందర్భాలు వచ్చేశాయి! కాకపోతే ఈసారి సంప్రదాయంతో చెలరేగిపోవాలి. ఇప్పుడు చెప్పబోతున్నది దసరా, దీపావళి గురించి అని మీకీపాటికే అర్థమై ఉంటుందిగా! చక్కనమ్మలూ, చక్కనయ్యలూ.. అయితే పదండి.. ఈ పండగల వేళ ఎలా మెరిసిపోవాలో తెలుసుకుందాం..

పండగని శ్రద్ధగా జరిపించేది పెద్దలైతే.. సందడి మాత్రం యూత్‌దే. ఆధునికతకు అంబాసిడర్లు అయిన జనరేషన్ జడ్ ఆ వేళ మాత్రం బుద్ధిమంతుల్లా సంప్రదాయ దుస్తుల్లో ఒదిగిపోతారు. అమ్మాయిలు పట్టు పావడాలు, చీరకట్టుల్లో ముస్తాబైతే.. అబ్బాయిలు పంచెకట్టుకి జై కొడుతుంటారు. మరి ఈసారి దసరా, దీపావళికి డబుల్ ధమాకాలా వెలిగిపోవాలంటే ఈ సొగసు సూత్రాలు పాటించాల్సిందే.

అమ్మాయిలు సంప్రదాయంగా..

టీనేజ్, కాలేజీ అమ్మాయిల నుంచి ప్రౌఢల వరకు పండగ వేళ ఆ కళ ఉట్టి పడటానికి పట్టుచీరలకే ఓటేస్తుంటారు. ఆ పట్టులో వాళ్లు కోరినన్ని రకాలు ఉండనే ఉంటాయి. ఎరుపు, ఆకుపచ్చ, పసుపు.. ఇలాంటి వర్ణాల చీరలకు జతగా క్లాసిక్ రవికెలు ధరించి, వాటికి తగ్గట్టుగా ఆభరణాలు వేసుకుంటే మహాలక్ష్మిలా మెరిసిపోవడం ఖాయం. సౌకర్యంగా ఉండాలి.. స్టైల్‌గా కనిపించాలి.. సంప్రదాయం అనిపించుకోవాలి అని భావించే చక్కనమ్మలు అనార్కలీ సూట్‌కి ఓటేయొచ్చు. వీటికి కాస్త ఎంబ్రాయిడరీ తళుకులు అద్దితే పండగవేళ అందరి చూపూ మీపైనే పడుతుంది. అందులోనూ ఎరుపు, ఆరెంజ్, రాయల్ బ్లూ రంగులైతే మరింత హుందాగా ఉంటాయి. అన్నట్టు ఈ స్టైల్‌కి జుంకాలు పెట్టుకుంటే కాంబినేషన్ అదిరిపోతుంది. సంప్రదాయం, సౌకర్యం రెండూ ఉండాలి అని భావించే భామలు కుర్తాలు ఎంచుకోవచ్చు. ఈ సమయంలో క్రెప్, ఫ్లేర్, గౌనులా పొడవాటివి ధరిస్తే అందంగా, హుందాగా ఉంటాయి. వీటికి జతగా పలాజో ప్యాంట్లు, రంగురంగుల దుపట్టాలు వేశారంటే పండగని ఒంటికి చుట్టుకున్నట్టే ఉంటుంది. సందడితో పండగకి వన్నె తెచ్చే పడుచు ప్రాయులకు లెహెంగా, చోళీ మంచి ఎంపిక. అచ్చ తెలుగు అమ్మాయిలైతే లంగా, ఓణీలు వేసుకోవచ్చు. అందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే సంప్రదాయ సింగారంలా ఉంటాయి. మరింత రిచ్‌గా కనిపించాలనుకుంటే గ్రాండ్ చోలీలు ఎంచుకోవచ్చు. ఈ స్టైల్ దుస్తులతోపాటు ముత్యాల హారాలు, వరుసల నెక్లెస్‌లు, స్టేట్‌మెంట్ చెవిరింగులు, పెద్ద పరిమాణంలో ఉండే కఫ్‌లు, దండ కడియాలు ధరిస్తే సొగసులకు నిండుదనం వస్తుంది.

అబ్బాయిల రాజసం..

అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలకు ఫెస్టివల్ వార్డ్‌రోబ్‌ని రకరకాల స్టైల్స్‌తో నింపేయడానికి అవకాశం తక్కువే. అయినా ఉన్నవాటితో ప్రయోగాలు చేస్తూ ఎంచక్కా 'దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా..' అంటూ పాడుకోవచ్చు. పండగ అనగానే ప్రతి కుర్రాడికీ గుర్తొచ్చేది కుర్తా పైజామాలే. వీటిపై నెహ్రూ కోట్ ధరించారంటే దీపావళి మతాబుల వెలిగిపోవచ్చు. పైగా ఇవి సంప్రదాయానికి ప్రతీక. ధోతీ ప్యాంట్లు సైతం పండగలు, శుభకార్యాల్లో మగానుభావుల ఎంపికలో ముందుంటున్నాయి. టీనేజ్ కుర్రాళ్ల నుంచి మధ్య వయస్కులదాకా ఎవరైనా వీటితో ముస్తాబు కావచ్చు. సాధారణంగా పెళ్లిళ్లలో ఎక్కువగా ధరించే షేర్వాణీలను ఈ దసరా, దీపావళికి కూడా వేసుకుంటే రాజసం ఉట్టిపడుతుంది. ఇందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే మరింత రిచ్‌గా కనిపిస్తారు. వీటికి జతగా లేత రంగు బాటమ్‌వేర్ ధరించారంటే ఆకర్షణ రెట్టింపవుతుంది. ఫ్యాబ్రిక్ విషయానికొస్తే అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా.. ఎవరైనా సిల్క్, కాటన్, షిఫాన్, జార్జెట్‌ని ట్రై చేయొచ్చు. కొట్టొచ్చినట్టు కనిపించాలంటే మాత్రం ముదురు వర్ణాలను ఎంచుకొమ్మని ఫ్యాషన్ గురూలు చెబుతున్నారు.



ప్రయోగాలకు బోలెడు అవకాశాలు

దసరా, దీపావళి పండగలంటే మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఈ సమయంలోనూ స్టైల్‌తో ఎన్నో ప్రయోగాలు చేయొచ్చు. సిల్క్, ఖాదీ, కలంకారీ, చేనేత కాటన్ ఫ్యాబ్రిక్ అనువుగా ఉంటాయి. వీటితో సౌకర్యం, హుందాతనం రెండూనూ. రెడ్, పీకాక్ బ్లూ/గ్రీన్, రాయల్ బ్లూ రంగులు సొగసులను ద్విగుణీకృతం చేస్తాయి. అమ్మాయిలకు పట్టు చీరలు, కుర్తీలు ఎవర్‌గ్రీన్ స్టైల్. ధోతీ లుక్, లాంగ్ కుర్తాలు లేదా లేత కుర్తాలకు జతగా మోజరీలను అబ్బాయిలు వేసుకోవచ్చు. మెటల్ లేదా లెదర్ స్ట్రాప్ వాచీలు ధరిస్తే హుందాగా కనిపిస్తారు.

– షణ్మిత, ఫ్యాషన్ డిజైనర్

థియేటర్‌లో.. హీరోల్లా..!

హీరో తెరపై విలన్‌తో ఫైటింగ్ చేస్తుంటే.. మనమే అతడ్ని చితక్కొడుతున్నట్టు సీట్లో ఎగిరెగిరి పడతాం. హీరోయిన్‌తో డ్యూయెట్ పాడుతుంటే.. ఆ స్థానంలో మన్నల్ని ఊహించుకొని మెలికలు తిరిగిపోతుంటాం. ఈలలు, చప్పట్లు.. అబ్బో మనం ప్రేక్షకుడు అన్న సంగతి మర్చిపోయి థియేటర్‌లోనే నవరసాలూ పండిస్తాం. సినిమాలో హీరో తన పాత్రలో లీనం అవుతాడో, లేదో తెలియదుగానీ ప్రేక్షకుడిగా అన్నీ రక్తి కట్టిస్తాం. అంతవరకు ఓకే! ఆ శ్రుతి మించితేనే వస్తుంది చిక్కంతా. అలా జరిగినప్పుడు 'మేం సినిమా చూడాలా.. మీ చిందుల్ని వీక్షించాలా?' అని చిరాకు పడుతుంటారు మిగతా ప్రేక్షకులు. అందుకే మన భావావేశం ఇతరుల ఆక్రోశానికి గురి కాకుండా ఉండాలంటే 'థియేటర్ ఎటికెట్' పాటించాలి. అంటే 'రేసుగుర్రం' సినిమాలో శ్రుతీ హాసన్‌లా భావోద్వేగాలను మనసులోనే అణుచుకొమ్మని కాదుగానీ.. చుట్టూ వందలమంది ఉన్నారని గుర్తుంచుకొని, వాళ్ల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకుని ప్రవర్తిస్తే చాలు. హాలులో లైట్లు ఆర్పేసినా, టైటిల్స్ మొదలైనా.. కొందరు పక్కవాళ్లతో ముచ్చట్లు ఆపరు. ఇంకొందరైతే శుభం కార్డు పడ్డా.. ఆ కులుకుల ఎండ్ కార్డ్ వేయరు. ఆ మాత్రం దానికి థియేటర్‌దాకా వెళ్లడం ఎందుకు? జోరీగలా పక్కవాళ్లకు ఇబ్బంది కలిగించడం ఎందుకు?



ఇంతేనా.. ముందు సీట్లపై కాళ్లు పెట్టడం, సెల్‌ఫోన్లో పెద్దగా మాట్లాడటం, పదేపదే లేచి అటూఇటూ తిరగడం.. వీటికే హీరోయిజంగా భావిస్తుంటారు కొందరు. తిన్నా, మాట్లాడినా అతి కష్టమే ఇంకొందరికి. 'పక్కవాళ్లకి ఇబ్బంది కలుగుతుందనే కామన్‌సెన్స్ కూడా ఉండదు' అని ఎంతమంది అనుకుంటారో! 'ఈ చేష్టలు కేవలం సినిమా చూడటమే కాదు. సమాజం పట్ల మనకున్న దృక్పథాన్ని తెలియజేస్తుంది' అంటారు మానసిక నిపుణులు. ఇతరుల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకోలేకపోవడం, భావోద్వేగాలపై నియంత్రణ లేకపోవడం ఈ తరహా ప్రవర్తనకు కారణం అవుతుంటాయంటారు. సమయానికి థియేటర్‌కి చేరుకోవడం, సెల్‌ఫోన్ మ్యూట్‌లో పెట్టుకోవడం, సినిమా ఆడుతున్న సమయంలో మాట్లాడకపోవడం, చాటింగ్ చేయకపోవడం, ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించడం.. ఇవి పాటిస్తే మీకే కాదు.. పక్కవాళ్లకీ సినిమా చూసిన అనుభూతి కలుగుతుంది.

'సాఫ్ట్'గా పక్కన పెట్టేస్తున్నారు..

సందర్భం

ఓ చేతిలో కూల్‌డ్రింక్, మరో చేతిలో పిజ్జా లేదా బర్గర్, ఆపై ఆధునిక వస్త్రధారణ.. ఇవీ జనరేషన్ జడ్, మిలీనియల్స్ ఆనవాళ్లు. కానీ జంక్‌ఫుడ్, శీతలపానీయాల వాడకాన్ని గణనీయంగా తగ్గిస్తోంది ఇప్పటి యూత్. ఇది 'మింటెల్' అనే సంస్థ చేసిన అధ్యయనంలో తేలిన వాస్తవం. ఈతరం కుర్రకారులో 34 శాతం మంది మెరుగైన జీవనశైలి కోసం సాఫ్ట్‌డ్రింక్స్‌ని పక్కన పెట్టేస్తున్నారట. దాంతో వాటి అమ్మకాలు భారీగా తగ్గిపోతున్నాయి. చేసేదేం లేక ఆఫ్ సీజన్‌లో శీతల పానీయాల సంస్థలు ఎన్నో రాయితీలు ప్రకటిస్తున్నాయి. ఈ కాలం, ఆ కాలం అని తేడా లేకుండా అన్నికాలాల్లో దుమ్ము రేపే అమ్మకాలు కేవలం వేసవిలోనే ఫర్వాలేదన్నట్టుగా ఉంటున్నాయి. 'యువతలో ఎందుకీ మార్పు?' అంటే వాళ్లకి ఆరోగ్య స్పృహ పెరగడమే కారణం. యాడెడ్ షుగర్స్ పదార్థాలు, కూల్‌డ్రింక్స్ వాడకంతో ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, ఇన్సులిన్



రెసిస్టెన్స్, గుండెజబ్బుల అవకాశం ఎక్కువ కావడంతో వాటిని పక్కన పెడుతున్నామని ఈ సర్వేలో యువత స్పష్టం చేశారు. ఆరోగ్య చిట్కాలు, మెరుగైన జీవనశైలి సూత్రాలు చెప్పే ఇన్‌ఫ్లుయెన్సర్లు సైతం కొంతమేర ప్రభావం చూపిస్తున్నారు. దీనికితోడు సాఫ్ట్‌డ్రింక్స్‌కి ప్రత్యామ్నాయాలుగా కొన్ని రెస్టరంట్లు అల్లం ద్రావణం, టానిక్ వాటర్‌లాంటివి అందుబాటులో ఉంచుతున్నాయి. వెరసి, సాఫ్ట్‌డ్రింక్స్‌కి కుర్రజనం సాఫ్ట్‌గా దూరమవుతోంది.

ఈఫిల్ టవరే.. భాగస్వామి!

'మనుషులు అర్థం చేసుకోవడానికి మాది మామూలు ప్రేమ కాదు.. అగ్నిలాగ స్వచ్ఛమైనది...' అంటున్నారు కొందరు. అలాగని ఆ ప్రేమను గుండెల్లోనే దాచుకోలేదు. ఇష్టపడిన వాటిని పెళ్లాడి ఒక్కటయ్యారు. ఇంతకీ వాళ్లు ఎవర్ని ప్రేమించారు? ఎలా పెళ్లాడారో తెలుసుకుంటే ఆశ్చర్యపోవడం ఖాయం.



- ఎరికా లాబ్రీ అనే అమ్మడు పారిస్‌లోని ఈఫిల్ టవర్‌ని పెళ్లాడింది. పెళ్లికూతురిలా ముస్తాబై వచ్చి, తన దుపట్టాని టవర్‌లోని ఒక ఇనుప దిమ్మెకు చుట్టి సంప్రదాయబద్ధంగా పెళ్లాడింది. ఆ తర్వాత గాఢంగా ఓ ముద్దు కూడా పెట్టేసింది.
- ఆరోన్ చెర్వెనాక్ తన ఐఫోన్ వెనక వైపు ఒక బంగారు ఉంగరాన్ని అతికించి, దాన్ని తన వేలికి తొడుక్కుని పెళ్లి అయ్యిందనిపించాడు.
- మీర్వేన్ రోచా మోరాస్ అనే సుందరాంగి ఒక అందగాడి బొమ్మని వివాహం చేసుకుంది. 'ప్రాణం లేని బొమ్మకి మనుషుల్లా మోసం చేయడం తెలియదు. అందుకే దాన్ని నా భాగస్వామిగా చేసుకుంటున్నా' అంది. ఆ బొమ్మకి తన గుండెల్లోనే కాదు.. పడకగదిలోనూ స్థానం ఇచ్చింది రోచా.
- ఒక చెట్టుని పెళ్లికూతురిలా ముస్తాబు చేసి, బ్యాండు మేళంతో వేడుక చేస్తూ మరీ పెళ్లాడాడు రిచర్డ్ టోరెస్. చెట్టు కన్నా నిస్వార్థంగా తనకేదీ కనిపించలేదని అలా చేశాడట.

మట్టి వాసన.. మళ్లీ చూద్దామా?

ఎప్పుడెప్పుడు వీకెండ్ వస్తుందా.. ఎప్పుడెప్పుడు సెలవులు దొరుకుతాయా అని ఉద్యోగులు, కాలేజీ కుర్రోళ్లు ఎదురుచూస్తుంటారు. ఒకేలాంటివి కాకుండా విభిన్నంగా ఉండేలా కొత్త కొత్త ప్రదేశాల కోసం నెట్టింట జల్లెడ పడుతుంటారు. ఆ కోవలో తాజాగా యూత్ ఫేవరిట్ డెస్టినేషన్‌గా మారింది అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు సమీపంలోని 'దేశీయ ఎకో రిసార్టు'. ఇది పూర్తిగా మట్టితో నిర్మించి, అలికిన గుమ్మాలతో కళకళలాడే చిన్ని చిన్ని నివాసాల సముదాయం. మన్యం వచ్చే పర్యాటకులకు అక్కడి సాధారణ జీవన విధానాన్ని రుచి చూపించాలనే ఆలోచనతో పురీకి చెందిన యుగబ్రత్‌కర్ దీనికి రూపమిచ్చారు. ఈ రిసార్టులోకి అడుగుపెట్టగానే మట్టివాసనలు



మనకు పాత రోజులను గుర్తుచేస్తాయి. పిజ్జాలు, బర్గర్ల వంటి జంక్ ఫుడ్ కాకుండా సేంద్రియ కూరగాయలు, ధాన్యాలతో చేసిన ఆరోగ్యకరమైన భోజనం రారమ్మంటూ ఊరిస్తుంది. అంతేకాదు.. చుట్టుపక్కల గ్రామాల చిన్నారులకు పర్యాటకులతో వివిధ అంశాలపై శిక్షణ కూడా ఇప్పిస్తుంటారు. ఇలా విభిన్నమైన అనుభూతిని పంచుతూ హైదరాబాద్, పుణె తదితర నగరాల నుంచి యువతను ఆకర్షిస్తోంది.

– ఉదయ్, ముంచంగిపుట్టు గ్రామీణం

డజను స్టార్ గులాబీలు రూ.100

● ఆకాశాన్నంటిన విరుల ధరలు

కడియం, న్యూస్‌టుడే: దసరా సందర్భంగా పూల ధరలు ఆకాశాన్నంటాయి. బహిరంగ మార్కెట్‌లో డజను గులాబీలు రూ.100 మేర ధర పలికాయి. చామంతులు సైతం 250 గ్రాములు రూ.150 మేర అమ్మకం జరిగాయి. రాజమహేంద్రవరంలో ఈ పరిస్థితి కనిపించింది. ఇక, జాతీయస్థాయిలో విరులకు పేరు గాంచిన కడియపు లంక అంతర్రాష్ట్ర పూల మార్కెట్‌లోనూ దసరా సందడి నెలకొంది. కొనుగోలుదారులతో శుక్రవారం మార్కెట్ కిటకిటలాడింది. శరన్నవరాత్రుల కారణంగా నిత్యం సుమారు 30 నుంచి 40 టన్నుల పూలు రవాణా, విక్రయాలు జరిగాయని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు. మరో రెండు వారాల్లో కార్తీక మాసం ప్రారంభమవుతున్న క్రమంలో మార్కెట్ మరింత రద్దీగా మారే అవకాశముంటుందనీ చెబుతున్నారు.



మార్కెట్‌లో అత్యధిక ధర పలుకుతున్న స్టార్ గులాబీలు

రకం	ధర (కేజీ రూ.లలో)
స్టార్ గులాబీలు	500
జాజులు	1400
మల్లెలు	1800
కాగడాలు	800
లిల్లీలు	500
చామంతి (తమిళనాడు)	300
చామంతి (నీలం)	400
చామంతి (తెలుపు)	450
బంతి (కర్ణాటక)	130-150
ఆరెంజ్ బంతి	130
కనకాంబరం బారు ఒక్కొంటికీ	రూ.450

ఇదీ పరిస్థితి: విజయదశమి పురస్కరించుకుని శుక్రవారం కడియం పూల మార్కెట్‌లో ధరలు ఈ రీతిన పలికాయి. ఇక్కడి కంటే బయటి మార్కెట్‌లో ధరలు మరింత ఎక్కువగా ఉండటం గమనార్హం.

ఆపద్బాంధవి.. ఆది పరాశక్తి

దసరా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. దుర్గామాతను నెలకొల్పి నేడు పదో రోజు శనివారం ఆయా ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

91 ఏళ్లుగా ఉత్సవాలు..

రాజమహేంద్రవరం సాంస్కృతికం: గోదావరి తీరంలో దేవీచౌక్ కేంద్రంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న ఉత్సవాలను రాజమహేంద్రవరం నగరానికి చెందిన బత్తుల మునియ్య, కామరాజు నిర్వహణలో ప్రారంభించారు. వ్యాపార నిమిత్తం వారిద్దరూ కోల్‌కత్తాకు వెళ్లిన సమయంలో అక్కడ అమ్మవారికి జరుగుతున్న దసరా వేడుకను చూసి 1934లో ఇక్కడ ఉత్సవాలు మొదలుపెట్టారు. అలా మొదలైన ఉత్సవాలను వారి వంశీకులు కొనసాగిస్తున్నారు. మొదట్లో వారి పూర్వీకులు అనుసరించిన విధానాలే నేటికీ కొనసాగిస్తూ ఉత్సవాల్లో నాటక కళాకారులకు అవకాశం కల్పిస్తున్నారు. దసరా మొదటి నుంచే రోజుకు 10 వేలకు పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. విజయదశమి పర్వదినాన అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరీదేవిగా అలంకరిస్తారు. నేడు ఉదయం కుంకుమ పూజలు చేస్తారు. దసరా రోజు ఉత్సవాల్లో లక్షకు పైగా భక్తులు పాల్గొంటారని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బత్తుల రాజరాజేశ్వరరావు తెలిపారు.



భక్తుల కొంగు బంగారం కోటసత్తెమ్మ..

నిడదవోలు: చల్లని తల్లి.. భక్తుల కొంగు బంగారం నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ. అమ్మవారి విగ్రహం 11వ శతాబ్దానికి చెందిన తూర్పు చాళుక్యుల కాలం నాటిదని చరిత్ర చెబుతుంది. ఆనాడు నిడదవోలును నిరవద్యపురంగా పిలిచేవారు. ఈ ప్రాంతాన్ని పాలించిన చాళుక్య వీర భద్రుడు తన కోటలో శక్తి స్వరూపిణిగా కోటసత్తెమ్మను పూజించేవారు. కాలక్రమేణా అమ్మవారి విగ్రహం కనుమరుగైంది. 1934లో తిమ్మరాజుపాలెంకు చెందిన దేవులపల్లి రామమూర్తిశాస్త్రి పొలం దున్నుతుండగా అమ్మవారి విగ్రహం బయటపడింది. ఆ విగ్రహాన్ని అక్కడే ప్రతిష్ఠించారు. శనివారం అమ్మవారికి నిత్యాభిషేకం, చండీ పారాయణం, హోమం, సహస్రనామ కుంకుమపూజలు, రాత్రి 8 గంటలకు శమీ పూజ నిర్వహించనున్నారు. అమ్మవారిని బంగారు అభరణాలు, పచ్చిపూలతో ప్రత్యేకంగా అలంకరించనున్నారు.



వెంకన్నను దర్శించుకున్న న్యాయమూర్తి

రంపచోడవరం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ఐ.పోలవరంలో గోవిందగిరిపై వేంచేసిన వేంకటేశ్వరుని ఆలయాన్ని శుక్రవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికారు.



ఆలయం వద్ద జిల్లా జడ్జి సునీత

ప్రయాణ ప్రాంగణాలు కిటకిట

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: దసరా పండగ నేపథ్యంలో అటు ఆర్టీసీ, ఇటు రైల్వేలో శుక్రవారం ప్రయాణికుల రద్దీ కొనసాగింది. ప్రయాణ ప్రాంగణాలు కిటకిటలాడాయి. శనివారం విజయ దశమి కావడంతో ఆర్టీసీ లోకల్ సర్వీసులకు డిమాండ్ పెరిగింది. రాజమహేంద్రవరం కాంప్లెక్స్ నుంచి ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా కన్పించింది. ప్రధాన బస్టాండ్ నుంచి విశాఖకు నాలుగు అదనపు సర్వీసులు నడిచాయి. అటు హైదరాబాద్ నుంచి ప్రయాణికులతో నాలుగు ప్రత్యేక సర్వీసులు ఇక్కడికి వచ్చాయి. శనివారం మరో నాలుగు ప్రత్యేక సర్వీసులు హైదరాబాద్ నుంచి ప్రయాణికులను తీసుకొస్తాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

రైల్వేస్టేషన్‌లో ఇలా..

పండగకు సొంతూళ్లకు వచ్చి వెళ్లే ప్రయాణికులతో రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లోనూ రద్దీ కొనసాగింది. ఇక్కడి స్టేషన్ మీదుగా శుక్రవారం మూడు ప్రత్యేక సర్వీసులు నడిచాయి. విజయవాడ-శ్రీకాకుళం, శ్రీకాకుళం-విజయవాడ, సికింద్రాబాద్-కాకినాడ టౌన్ ప్రత్యేక రైళ్లలో అధిక సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.



అమలాపురం వెళ్లే బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	11,500
పాతకాయ: గండేరా	17,500
గటగట	15,500
కొత్తకాయ: గండేరా	16,500
గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,500-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	3,750
కిలో	260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	125-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

దుర్గమ్మకు ముడుపులు చెల్లించుకొని తిరిగొస్తూ..

● రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి ● మరొకరికి తీవ్ర గాయాలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: భవానీ దీక్ష పూర్తి చేసుకొని విజయవాడలోని అమ్మవారి ఆలయానికి వెళ్లి ముడుపు చెల్లించుకొన్న ఇద్దరు భక్తులు తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై ఒకరు దుర్మరణం చెందగా, మరొకరి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికుల వివరాలు ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలికి చెందిన దండా యశ్వంత్(28) రాజమహేంద్రవరంలో అద్దె ఇంట్లో ఉంటూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పని చేస్తున్నాడు. ఆయన తల్లిదండ్రులు ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తమ్ముడు విదేశాల్లో చదువుతున్నాడు. దసరా ఉత్సవాలు సందర్భంగా కొంతమంది మిత్రులతో కలిసి యశ్వంత్ భవానీ దీక్ష చేపట్టారు. గురువారం విజయవాడలోని అమ్మవారి ఆలయానికి వెళ్లి ముడుపు చెల్లించుకొని స్నేహితుడి ఆకుల అబిశేషుతో కలిసి ద్విచక్ర వాహనంపై రాజమహేంద్రవరం బయలుదేరారు. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో దేవరపల్లి మండలం యర్నగూడెంలోని జాతీయ రహదారిపై గండి చెరువు సమీపంలో వారు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం ప్రమాదవశాత్తూ జారిపోయి రహదారి మధ్యలో ఉన్న విభాగిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యశ్వంత్(28) అక్కడికక్కడే మృతి చెందగా, ఆకుల అబిశేషుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హైవే పోలీసులు అంబులెన్స్‌లో తొలుత కొవ్వూరు, అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. యశ్వంత్ మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం గోపాలపురం సీహెచ్‌సీకి తరలించారు. చేతికందొచ్చిన మనవడు మృతితో యశ్వంత్ తాతయ్య, నానమ్మ శోకసముద్రంలో మునిగారు. ఈ సంఘటనకు సంబంధించి మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.



యశ్వంత్ (పాత చిత్రం)

యువతిని మోసగించిన యువకుడిపై కేసు

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రేమ పేరిట యువతిని మోసగించిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. మండలంలోని అనంతపల్లికి చెందిన పెనుమాక సురేష్ తరచూ స్నేహితుడి ఇంటికి వెళుతూ ఆయన సోదరితో పరిచయం పెంచుకుని.. ప్రేమిస్తున్నానని నమ్మించారు. గత నెల 29న ఆమెకు తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో తల్లిదండ్రులు రాజమహేంద్రవరంలోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు గర్భం దాల్చినట్లు అయినట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని యువతి సురేష్‌కు చెప్పగా తనకు సంబంధం లేదని, చేతనైన పని చేసుకో అంటూ అడ్డం తిరిగాడు. దీంతో ఆమె తల్లిదండ్రులు గ్రామంలోని పెద్దల దృష్టికి తీసుకెళ్లగా వారికీ కూడా సరైన సమాధానం చెప్పకపోవడంతో గురువారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ శ్రీనివాస్ శుక్రవారం ఉదయం గ్రామానికి వెళ్లి విచారించి, యువతిని మోసగించిన పెనుమాక సురేష్‌పై కేసు నమోదు చేశారు.

రాజమహేంద్రవరం

జగజ్జనని.. మహిషాసుర మర్దిని


మార్కండేయస్వామి ఆలయంలో..


అలంకరణలో లక్ష్మీనారాయణులు


దేవీచౌక్‌లో శ్రీబాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారికి హారతి పడుతున్న అర్చకుడు


తమలపాకుల అలంకరణలో వాసవీ మాత

మహిషాసురుని వధించి లోక శాంతిని ప్రసాదించిన జగజ్జనని మహిషాసురమర్దినిగా అవతరించింది. దేవీచౌక్‌లో మహోత్సవ సందర్భంగా అమ్మవారి ఉత్సవమూర్తిని మహిషాసురమర్దినిగా అలంకరించారు. మందార పూలతో అఖిలాండేశ్వరి పూజ నిర్వహించి పులిహోర, గారెలు నైవేద్యం సమర్పించారు. శ్రీబాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారికి గజమాలతో అలంకరించి హారతి అందించారు. ఆలయ ఆవరణలో భక్తులతో సామూహిక కుంకుమ పూజలు చేయించారు.

– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

✦ సీతంపేట రామాలయంలో మహాలక్ష్మి అమ్మవారికి వివిధ రకాల పూలతో అలంకరించి కుంకుమార్చన నిర్వహించారు. జేఎన్ రోడ్డులోని శివకామేశ్వరి పీఠంలో నవదుర్గలను అలంకరించి పూజలు చేశారు.


సీతంపేట రామాలయంలో మహాలక్ష్మీ అమ్మవారికి కుంకుమార్చన


అష్టలక్ష్మి ఆలయంలో భక్తుల సామూహిక పూజలు


బొమ్మలకొలువులో దుర్గాదేవి, అష్టలక్ష్ములు

బొమ్మల కొలువు

రాజమహేంద్రవరం సాంస్కృతికం : దసరా ఉత్సవాల్లో భాగంగా నగరం మల్లిన నగర్‌లోని ఓ ఇంట బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. పట్టువస్త్రాలతో అలంకరించిన దుర్గాదేవి, అష్టలక్ష్ములు, రామావతారం, కృష్ణావతారం, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలతో కొలువుదీరిన దేవతామూర్తులు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

దేవీచౌక్‌లో నేడు:

- అలంకరణ: శ్రీరాజరాజేశ్వరీదేవి
- సాంస్కృతిక కార్యక్రమం: రాత్రి 10గంటలకు శ్రీరామాంజనేయ యుద్ధం నాటక ప్రదర్శన
- శ్రీఉమా మార్కండేయస్వామి ఆలయంలో అమ్మవారి ఉత్సవమూర్తికి మహిషాసుర మర్దినిగా అలంకరించి కుంకుమార్చన చేశారు.
- వంకాయలవారి వీధిలోని అష్టలక్ష్మి ఆలయంలో లక్ష్మీనారాయణులకు పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో అలంకరించి హారతి సమర్పించారు.
- వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి తమలపాకులతో అలంకరించి కుంకుమార్చన నిర్వహించారు.

దశ ప్రతిబంధకాలు వీడితే నిత్య దసరా



1 అతి ప్లాస్టిక్ వినియోగం చేటు తెస్తోంది. నగరంలో విడుదలవుతున్న మొత్తం చెత్తలో 40 మెట్రిక్ టన్నులు ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయి. జీవనది గోదావరి కాలుష్యం బారిన పడుతోంది. ఈ నేపథ్యంలో నగరంలో తక్కువ మైక్రాన్ల ప్లాస్టిక్ వస్తు విక్రయాలకు అడ్డుకట్ట పడాలి.

2 నగరంలో ప్రతీ రోజు 160 మెట్రిక్ టన్నుల చెత్త విడుదలవుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో చెత్త భారం పర్యావరణానికి ముప్పుగా మారింది. తడి చెత్త నుంచి సేంద్రీయ ఎరువులు తయారీ, పొడి చెత్తలో వచ్చే వ్యర్థాలను రీ-సైక్లింగ్ పూర్తిస్థాయిలో చేయాల్సిన ఆవశ్యకత ఉంది.

3 నగరంలో శుభ్రమైన తాగునీటిని అందించాల్సి ఉంది. నేటికీ రెండు పూటలా తాగునీటిని సరఫరా చేయలేకపోతున్నారు. ప్రస్తుతం రోజుకు 65 ఎంఎల్‌డీ నీటిని అందిస్తున్నారు. పెరిగిన జనాభా, అవసరాలకు అనుగుణంగా నీటి సరఫరా పెంచాల్సి ఉంది. పురాతన పైపులైన్లు మార్చాల్సి ఉంది.

4 నగరంలో వాయు కాలుష్యం పెరిగిపోతోంది. నగరంలో ప్రధాన ప్రాంతాల్లో ఉన్న పార్కులను మాత్రమే అభివృద్ధి చేయగా, మిగిలిన చోట్ల పచ్చదనం కరవవుతోంది. రహదారులకు ఇరువైపులా, డివైడర్ల మధ్యలో మొక్కలు పెంపకంతో పర్యావరణ హితానికి అడుగులు పడాలి.

5 నగరంలో ట్రాఫిక్ రద్దీ పెరిగిపోతోంది. ప్రస్తుతం 90 వేలకు పైగా పెరిగిపోయిన ఆటోలు, 2 లక్షలకు పైగా ఉన్న ద్విచక్ర వాహనాలు వల్ల ప్రతిరోజు ప్రధాన ప్రాంతాల్లో రాకపోకలకు ఆవాంతరాలు ఎదురవుతున్నాయి. రహదారులు, నడకమార్గాలు ఆక్రమణలతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాలి.

చారిత్రక నగరంగా వెలుగొందుతున్న నగరంలో కొన్ని సమస్యలు అభివృద్ధికి ప్రతిబంధకంగా మారాయి. ఇప్పుడిప్పుడే అధికార యంత్రాంగం సమస్యల పరిష్కారానికి అడుగులు వేస్తున్న వేళ ఆ కృషి మరింత ముందుకు సాగాలి. నగరవాసి సహకారంతోనే ఆ అభివృద్ధి కల సాకారమవుతుంది. నగరం నిత్యనూతనంగా పండగ శోభతో వెలుగొందుతుంది.

– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

6 నగరంలో ఏ రోడ్డు చూసినా అతుకుల బొంతే. ఏటా రూ.లక్షలు మరమ్మతుల రూపేణా ఖర్చుచేస్తున్నా నెలల వ్యవధిలో మళ్లీ మామూలే. వాహన చోదకులకు నిత్య యాతనగా మారింది. ఈసారైనా నాణ్యతగల పనులు చేపట్టి దారులకు రూపునివ్వాలి.

7 సాంస్కృతిక, ఆధ్యాత్మికంగా కేంద్రంగా ఉన్న నగరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలి. హేవలాక్ బ్రిడ్జి సుందరీకరణ, గోదావరి బండ్ రోడ్డు విస్తరణ, లంకలను పర్యాటకంగా అభివృద్ధి చేయడం వంటి ప్రాజెక్టులు త్వరగా పట్టాలెక్కాలి.

8 రాష్ట్ర విభజన తర్వాత అటు విజయవాడ, ఇటు విశాఖకు మధ్య ఉన్న చారిత్రక నగరిని స్మార్ట్ సిటీ జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉంది. జనాభా ప్రకారం సుమారు 5 లక్షలు దాటడంతో ఆ మేరకు అర్హత ఉన్న ఈ నగరాన్ని కేంద్రం గుర్తించి, నిధులు కేటాయిస్తే మరింత అభివృద్ధి సాకారమవుతుంది.

9 నగరంలో బయట తిందామంటే భయపడే పరిస్థితి. ఇటీవల కాలంలో 79 హోటళ్లపై కార్పొరేషన్ అధికారులు దాడులు నిర్వహించారు. 78 హోటళ్లకు నోటీసులు జారీ చేశారు. రెండు హోటళ్లను సీజ్ చేశారు. ఈ దాడులు నిరంతరం సాగి నగరవాసుల ఆరోగ్యానికి భరోసా లభించాలి.



10 కాస్త వర్షానికి నగరం ముంపు సమస్య ఎదుర్కొంటోంది. కాలువల విస్తరణకు త్వరత్వరగా అడుగులు పడాలి. అమృత్ పథకంలో తలపెట్టిన పనులు పూర్తిచేయాలి. కాలువల ఆధునికీకరణకు రూ.40 కోట్ల వరకూ నిధులు అవసరం.

బంగారు తల్లి.. పార్వతీదేవి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం గోదావరిగట్టున ఉన్న శ్రీఉమా మార్కండేయస్వామి ఆలయంలో కొలువైన పార్వతీదేవి స్వయంభువుగా వెలిశారని భక్తుల విశ్వాసం. అమ్మవారికి పండుగల సందర్భంలో ప్రత్యేకించి బంగారు నగలతో అలంకరిస్తామని ఆలయ ప్రధానార్చకుడు పెద్దింటి నీలకంఠశర్మ తెలిపారు. 1993లో ఆలయ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన చందన రమేష్ అప్పట్లో పార్వతీదేవికి 60 గ్రాముల సువర్ణ కిరీటం బహూకరించారన్నారు. దసరా పర్వదినాల్లో ఈ కిరీటంతో అలంకరిస్తామన్నారు. ఎం.రాజా అనే భక్తుడు 30 గ్రాములతో బంగారు వడ్డాణం అమ్మవారికి బహూకరించారు. పచ్చల హారం, కర్ణాభరణాలు, మంగళసూత్రాలు, మరికొన్ని నగలు అమ్మవారికి కార్తిక పౌర్ణమి, సంక్రాంతి, శివరాత్రి పర్వదినాల్లో అలంకరిస్తామని చెప్పారు. అత్యంత వేడుకగా జరిగే దసరా ఉత్సవాల్లో పార్వతీదేవి ఉత్సవమూర్తికి తిథుల ప్రకారంగా అలంకరించి పూజలు నిర్వహిస్తారు.


ఆభరణాలతో అమ్మవారు

సినిమాలు దానవాయిపేట: శ్యామల, ఊర్వశి: వేట్టయన్, రాజా: మార్టిన్, కుమారి, సూర్యప్యాలస్, అప్సర: దేవర, శివజ్యోతి, అశోక: విశ్వం, స్వామి: స్వాగ్, అనుశ్రీ: జనక అయితే గనక, సూర్యమినీ: జిగ్రా, రంభ: మా నాన్న సూపర్ హీరో, మేనక: సత్యం సుందరం, మార్టిన్(రెండేసి ఆటలు), వీఎస్ మహల్: వేట్టయన్, దేవర(రెండేసి ఆటలు).

తలసేమియా బాధితులను ఆదుకోవాలి


రక్తదానం చేస్తున్న యువత. చిత్రంలో గోరంట్ల తదితరులు

దేవీచౌక్, న్యూస్‌టుడే: తలసేమియా బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. శుక్రవారం స్థానిక చందాసత్రంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్, బెంగాలీ గోల్డ్ స్మిత్ దుర్గా పూజ సొసైటీ, జైన్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు, రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుచ్చయ్యచౌదరి అమ్మవారిని దర్శించుకుని రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. జీఎస్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోరంట్ల రవిరామ్ కిరణ్, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌లు రక్తదానం చేయడానికి వీలుగా నగరంలో బ్లడ్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చారన్నారు.

వైద్యానికి సాయం

టి.నగర్: కీళ్లవాతంతో బాధపడుతున్న చదలవాడ మేరీకి జైన్ సేవా సమితి ఆధ్వర్యంలో రూ.30 వేలు ఖరీదు చేసే రెండు ఇంజక్షన్లు శుక్రవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో అనూప్ జైన్, అలివేలు, ప్రియ, మొకమాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్యామలాసెంటర్‌లో సమస్యల తిష్ఠ

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్

శ్యామలా సెంటర్... నగరంలో ప్రధాన ప్రాంతాల్లో ఒకటి. ప్రయాణికులతో ఒకవైపు కోటిపల్లి బస్టాండ్.. మరోవైపు పెద్దసంఖ్యలో జనం రాకపోకలు సాగించే మెయిన్ రోడ్డు.. కూడలి చుట్టుపక్కల ఉన్న మూడు థియేటర్లకు వచ్చే ప్రేక్షకులు.. ఇలా ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. ఇలాంటిచోట సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

శ్యామలా థియేటర్ ఎదురుగా ఉన్న కాలువపై సిమెంటు పలకలు పాడైపోవటంతో పాదచారులు నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల పలకలు ఇష్టానుసారంగా ఉన్నాయి. శ్యామలా సెంటర్ వ్యాపార కూడలి ప్రదేశం. రాజమహేంద్రవరం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వందలాదిమంది వ్యాపార నిమిత్తం ఇక్కడకు వస్తుంటారు. ఇక్కడ ఉన్న మరుగుదొడ్లు పూర్తిగా పాడై వినియోగంలో లేకుండా పోయాయి. మంచినీరు రాక, టాయిలెట్ దిమ్మలు పాడై ఉండటంతో ఈ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అంతా కోరుతున్నారు.


వినియోగంలో లేని మరుగుదొడ్లు


పాడైన సిమెంటు పలకలు

వెయిట్ లిఫ్టింగ్‌లో రజత పతకం



శ్యామలా సెంటర్: హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన జాతీయ జూనియర్ మహిళా యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో లాలాచెరువు మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని జూహితగుణ(71 కేజీ విభాగం) రజత పతకం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎ.మల్లేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో బాలిక రెండు బంగారు పతకాలు సాధించిందన్నారు. ఈ సందర్భంగా డీఎస్ఈఓ కె.వాసుదేవరావు, డీవైఈఓ నారాయణ తదితరులు విద్యార్థినిని అభినందించారు.

హైఓల్టేజీతో గృహోపకరణాలు దగ్ధం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: స్థానిక రథం వీధి, రామపాదాలరేవులో మధ్యాహ్నం 1గంటకు అధిక విద్యుత్తు సరఫరా కావడంతో ఆ ప్రాంతంలోని 60 ఇళ్లలో ఫ్రిజ్‌లు, టీవీలు, ఫ్యాన్లు, మిక్సీలు, స్విచ్‌బోర్డులు తదితర విద్యుత్తు గృహోపకరణాలు కాలిపోయాయి. దీనిపై ధవళేశ్వరం విద్యుత్ శాఖ ఏఈ శ్రీనుబాబును వివరణ కోరగా.. విద్యుత్తు తీగలు ఒకదానికొకటి కలిసిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించామన్నారు.

స్తంభానికి తుప్పు.. పట్టించుకోకుంటే ముప్పు



రాజమహేంద్రవరంలోని ఆర్యాపురం సత్యనారాయణ స్వామి గుడి వీధి మలుపులో ఉన్న విద్యుత్తు స్తంభానికి ఆసరాగా(సపోర్టుగా) ఉన్న మరో ఇనుప స్తంభం అడుగు భాగంలో పూర్తి తుప్పు పట్టి ప్రమాదకరంగా ఉంది. పాఠశాల సమీపంలో ఇలా ప్రమాదకర స్తంభం ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల ప్రాంతంలో తప్పు పట్టి ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

దానవాయిపేట: నగరంలోని గౌతమ ఘాట్ వద్ద శుక్రవారం ఉదయం ఓ వృద్ధుడు(సుమారు 65 ఏళ్లు) అపస్మారకస్థితిలో పడి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కొన ఊపిరితో ఉన్న వృద్ధుడిని రెండో పట్టణ పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతడు సాయంత్రం సమయంలో మృతి చెందినట్లుగా వైద్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి

అన్నపూర్ణమ్మపేటకు చెందిన టి.శ్రీనివాస్ గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై తాడితోట బైపాస్ రోడ్డులో వెళ్తుండగా వాహనం అదుపుతప్పి రోడ్డు విభాగిని ఢీ కొన్నాడు. ఆ ప్రమాదంలో అతడి తలకు తీవ్రగాయం కావడంతో నగరంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి వర్గాలు ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు.

సారా విక్రయిస్తున్న ఒకరి అరెస్టు

వెంకటనగరం ప్రాంతానికి చెందిన ఎం.తాతాలు కాతేరు గ్రామ శివారులో సారా విక్రయస్తుండగా శుక్రవారం మూడో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పారిశుద్ధ్యం తీరు ఘోరం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్థానిక మున్సిపల్ కాలనీలో పారిశుద్ధ్య పరిస్థితులు ఘోరంగా ఉన్నాయి. నగర శివారు ప్రాంతంలో ఉన్న ఈ కాలనీలో కాలువల వ్యవస్థ దయనీయంగా మారింది. చాలా వరకూ ఈ ప్రాంతంలో కాలువలు శిథిలావస్థకు చేరాయి. దీంతో మురుగు బయటకు వెళ్లే మార్గం ఉండడం లేదు. కొన్నిచోట్ల కాలువల్లో పూడికలు తొలగించకపోవడంతో దోమలకు నిలయంగా మారుతున్నాయి. దీనికి తోడు ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో తుప్పలు పెరిగిపోవడంతో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతోంది. గతంలో అనేక సార్లు ఫిరాదు చేసినప్పటికీ యంత్రాంగం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ వీధి దీపాల సమస్య కూడా వేధిస్తోంది. లైట్లు వెలగకపోవడం వల్ల రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.



కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

రేషన్ సరకులు అందక అవస్థలు

పెరవలి, న్యూస్‌టుడే: మండలంలోని ఖండవల్లి ఒకటో వార్డు వాసులకు ఇంత వరకు రేషన్ సరకులు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజూ ఎండీయూ వాహనం కోసం ఎదురు చూడాల్సి వస్తోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి రేషన్ సరకులు సత్వరమే అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అమ్మవారికి మొక్కులు చెల్లింపు

నల్లజర్ల, న్యూస్‌టుడే: మండలంలోని కవులూరు శివారులో ఉన్న పోలేరమ్మ ఆలయాన్ని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, సుజాత దంపతులు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చీర, సారె సమర్పించి 108 టెంకాయల మొక్కు చెల్లించుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, తాను కొవ్వూరు ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు మొక్కులు చెల్లించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



పోలేరమ్మ తల్లికి పూజాదికాలు చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, సుజాత దంపతులు



తాళ్లపూడిలో..



కొవ్వూరు మెరకవీధిలో..



తీపర్రులోని గ్రామ దేవత



గోపవరం గుబ్బాలమ్మ



చీపురుగూడెంలోని కనకదుర్గ

దుష్టసంహారిణి.. దుర్గారూపిణి

దసరా ఉత్సవాల్లో భాగంగా కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో కొలువైన దుర్గమ్మవారి ఆలయాల్లో శుక్రవారం కుంకుమార్చనలు, అభిషేకాలు, వేదపారాయణాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవార్లను మహిషాసురమర్దినిగా అలంకరించారు. ● తాళ్లపూడిలోని నవదుర్గాదేవి మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయప్రాంగణంలో కుంకుమపూజలు జరిగాయి. వేగేశ్వరపురంలో భారీ అన్నదానం నిర్వహించారు. తాళ్లపూడిలోని రాజ్యలక్ష్మి, మలకపల్లిలో కనకదుర్గాదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ● కొవ్వూరు బసివిరెడ్డిపేటలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో సహస్ర కమలార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ● నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ ఆలయంలో నిర్వహించిన సహస్రనామ పూజల్లో 425 మంది దంపతులు పాల్గొన్నారు. అమ్మవారికి వివిధ రూపాల్లో రూ. 2,87,236 ఆదాయం సమకూరింది. ● పెరవలి మండలం మల్లేశ్వరంలోని కపిలమల్లేశ్వరస్వామి, మహిషాసురమర్దని ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ● గోపాలపురం మండలం కరిచర్లగూడెం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న మాతంగమ్మ ఆలయం వద్ద ఓంకార్ ఫెర్టిలైజర్స్ సహకారంతో భారీ అన్నసమారాధన నిర్వహించారు. - న్యూస్‌టుడే బృందం



కరిచెర్లగూడెంలో మాతంగమ్మ..



నిడదవోలులో..



కోటసత్తెమ్మ ఆలయంలో సహస్రనామ పూజలు



ఆవపాడు ముత్యాలమ్మ ఆలయం వద్ద



పెరవలి మండలంలో..

రతన్ టాటా మృతి తీరని లోటు

దేవరపల్లి: పారిశ్రామికవేత్త రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు పేర్కొన్నారు. స్థానిక బీహెచ్ఎస్ ఆర్ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో రతన్ టాటా చిత్రపటానికి శుక్రవారం పూలమాల వేసి నివాళి అర్పించారు. శివనాగప్రసాద్, పసుపులేటి ప్రసాద్ పాల్గొన్నారు.

కార్మిక సదస్సు జయప్రదానికి పిలుపు

నిడదవోలు: కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 18న విజయవాడలో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మకుమార్ కోరారు. ఈ మేరకు నిడదవోలులో గోడపత్రికను విడుదల చేశారు. నాయకులు లంకాడ గణపతి, పిచ్చా సూర్యకిరణ్, కోనేటి మల్లేశ్వరరావు, ముప్పిడి ప్రకాశం, వెంకట్రావు పాల్గొన్నారు.

పెరవలి మండలంలో అత్యధికంగా 250 దరఖాస్తులు

నిడదవోలు, న్యూస్‌టుడే: మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు శుక్రవారం రాత్రి 7 గంటలతో సమయం ముగిసింది. నిడదవోలు నియోజకవర్గంలో 19 దుకాణాలకు 861 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ ఆర్‌జే సతీష్ బాబు తెలిపారు. నిడదవోలు పట్టణంలో నాలుగు దుకాణాలకు 191, పెరవలి మండలంలో 5కు 250, నిడదవోలు మండలంలో 5కు 213, ఉండ్రాజవరం మండలంలో 5కు 207 దరఖాస్తులు వచ్చాయన్నారు. పెరవలి మండలం 84వ దుకాణానికి అత్యధికంగా 54 దరఖాస్తులు వచ్చాయి. అదే మండలంలో 86వ దుకాణానికి 53, నిడదవోలు పట్టణంలో 122వ దుకాణానికి 53, పెరవలి మండలంలో 87వ దుకాణానికి 50 దరఖాస్తులు వచ్చాయి. ఉండ్రాజవరం మండలం 118వ దుకాణానికి సంబంధించి 39 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈనెల 14న ఉదయం 8 గంటల నుంచి రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో లక్కీ డ్రా ద్వారా దుకాణాల కేటాయింపు జరుగుతుందన్నారు.

గోపాలపురం, దేవరపల్లి: దేవరపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాల్లోని 14 మద్యం దుకాణాలకు 775 దరఖాస్తులు వచ్చినట్లు సీఐ బళ్ల శ్రీనివాసరావు తెలిపారు. గోపాలపురం మండలంలోని 3 దుకాణాలకు 187, దేవరపల్లిలో 5కు 290, నల్లజర్లలోని 6కు 298 దరఖాస్తులు వచ్చాయన్నారు. గోపాలపురం మండల పరిధిలోని 54వ దుకాణానికి అత్యధికంగా 67 దరఖాస్తులు అందాయన్నారు.

చాగల్లు, కొవ్వూరు పట్టణం: కొవ్వూరు నియోజకవర్గంలో 16 మద్యం దుకాణాలకు 715 దరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ సీఐ జి.సత్యనారాయణ తెలిపారు. కొవ్వూరు పట్టణం 133, మండలంలో 205, చాగల్లులో 193, తాళ్లపూడిలో 184 దరఖాస్తులు అందాయన్నారు.

చంద్రబాబును కలిసిన శేషారావు



నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త బూరుగుపల్లి శేషారావు శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా పరిస్థితులను చంద్రబాబుకు ఆయన వివరించారు.

అప్రమత్తంగా ఉండాలి

చాగల్లు, కొవ్వూరు పట్టణం: భవానీ మాలదారులు విజయవాడ కాలినడక ప్రయాణంలో అప్రమత్తంగా ఉండాలని కొవ్వూరు పట్టణ సీఐ పి.విశ్వం సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొవ్వూరు గామన్ వంతెన వద్ద భవానీ మాలదారులకు విశ్రాంతి, తాగునీరు, అల్పాహారాన్ని పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అందించారు.

తక్కువ ధరకు నూనె విక్రయాలు ప్రారంభం

నిడదవోలు: ప్రస్తుతం నూనె ధరలు విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా ప్రజలకు తక్కువ ధరకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ నిర్ణయం మేరకు శుక్రవారం నిడదవోలులో కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ హాల్‌లో ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ తెదేపా, జనసేన, భాజపా అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్, నీలం రామారావు, బచ్చు సుమన్, పూసరపు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

పెరవలి: పిట్టలవేమరం వద్ద 16వ నంబరు జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై అప్పారావు తెలిపారు. మృతుడి వయస్సు 60 సంవత్సరాలు ఉంటుందని, నీలంరంగు చొక్కా, సిమెంటు రంగు నిక్కరు ధరించినట్లు చెప్పారు. ఇతని మృతదేహం తణుకు ప్రభుత్వాసుపత్రిలో ఉంచామని, ఆచూకీ తెలిసిన వారు సంప్రదించాలన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని భవానీ భక్తుడికి తీవ్ర గాయాలు

నల్లజర్ల, న్యూస్‌టుడే: కాలినడకన విజయవాడ వెళుతున్న భవానీ మాలధారుడిని వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన అనంతపల్లి శివారులోని వీరవల్లి టోల్ ప్లాజా సమీపంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం కాకినాడ జిల్లా గండేపల్లి మండలం రామయ్యపాలేనికి చెందిన నలుగురు మాలధారులు బుధవారం ఉదయం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి కాలినడకన బయలుదేరారు. గురువారం రాత్రి అనంతపల్లి శివారులో వెనుక నుంచి ద్విచక్రవాహనదారుడు అతివేగంగా వచ్చి కొండా స్వామి, మాటూరి శ్రీనివాస్ అనే మాలదారులను ఢీకొట్టాడు. ఈ ఘటనలో కొండా స్వామి స్వల్ప గాయంతో బయటపడ్డారు. శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలు కావడంతో తొలుత గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరానికి తరలించారు. ఈ ప్రమాదానికి కారకుడైన తెలికిచెర్లకు చెందిన మిద్దే సుకుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలి దుర్మరణం

చాగల్లు, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు టోల్‌గేట్ సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి చెందారు. సీఐ పి. విశ్వం, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం మైపాడుకు చెందిన పి. అనంతమ్మ కొంతకాలంగా కొవ్వూరు టోల్‌గేట్ వద్ద ఉంటున్నారు. శుక్రవారం కొవ్వూరు రోడ్డు కం రైలు వంతెన సమీపంలో రాజమహేంద్రవరం వెళ్లేందుకు బస్సు కోసం వేచి ఉండగా నిడదవోలు నుంచి రాజమహేంద్రవరం వెళ్లే ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై జగన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

దుర్వాసన తగ్గకుంటే ఆందోళన ఉద్ధృతం



సమావేశంలో మాట్లాడుతున్న గ్రామస్థుడు

గోకవరం, న్యూస్‌టుడే: అస్సాగో ఇథనల్ పరిశ్రమ నుంచి వచ్చే దుర్వాసన తగ్గకపోతే ఆందోళనను ఉద్ధృతం చేయాలని గుమ్మళ్ల దొడ్డి గ్రామస్థులు నిర్ణయించారు. స్థానిక రామాలయం వద్ద శుక్రవారం గ్రామస్థులు సమావేశమయ్యారు. భరించలేని దుర్వాసన రావడంతో ఇప్పటికే పలుమార్లు ఇథనల్ పరిశ్రమ వద్ద గుమ్మళ్లదొడ్డి గ్రామస్థులు ఆందోళన చేపట్టడంతో పాటు సమస్యను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లారు. గత నెల ఆయన పరిశ్రమను సందర్శించి అక్కడ పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడారు. పరిశ్రమలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిష్కరించి దుర్వాసనను పూర్తిగా నియంత్రించేందుకు వారికి 20 రోజులు గడువు ఇచ్చారు. ఈనెల 16తో గడువు ముగుస్తుండడంతో తదుపరి కార్యచరణపై చర్చించేందుకు గ్రామస్థులు సమావేశమయ్యారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి సమస్య వివరించడంతో పాటు 17 నుంచి ఆందోళనను చేపట్టాలని నిర్ణయించారు.

సినిమాలు

శ్యామల, ఊర్వశి: వేట్టయన్, రాజా: మార్టిన్, కుమారి, సూర్యప్యాలస్, అప్సర: దేవర, శివజ్యోతి, అశోక: విశ్వం, స్వామి: స్వాగ్, అనుశ్రీ: జనక అయితే గనక, సూర్యమినీ: జిగ్రా, రంభ: మా నాన్న సూపర్ హీరో, మేనక: సత్యం సుందరం, మార్టిన్, వీఎస్ మహల్: వేట్టయన్, దేవర

హైఓల్టేజీతో గృహోపకరణాలు దగ్ధం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: స్థానిక రథంవీధి, రామపాదాలరేవులో మధ్యాహ్నం 1గంటకు అధిక విద్యుత్తు సరఫరా కావడంతో ఆ ప్రాంతంలోని 60 ఇళ్లలో ఫ్రిజ్‌లు, టీవీలు, ఫ్యాన్లు, మిక్సీలు, స్విచ్‌బోర్డులు తదితర విద్యుత్తు గృహోపకరణాలు కాలిపోయాయి. దీనిపై ధవళేశ్వరం విద్యుత్ శాఖ ఏఈ శ్రీనుబాబును వివరణ కోరగా.. విద్యుత్తు తీగలు ఒక దానికొకటి కలిసిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించామన్నారు. ఇళ్లల్లో ఎంసీబీలు ఏర్పాటు చేసుకొంటే ఇలాంటి సమయాల్లో విద్యుత్తు నిలిచిపోయేదన్నారు.

బాలబడులు బాగుపడతాయ్..!

● అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ
● మరుగుదొడ్లు, నీటి సౌకర్యానికి నిధులు

న్యూస్‌టుడే, బొమ్మూరు

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన విషయం గత ప్రభుత్వం గాలికి వదిలేసింది. సదుపాయాలు కల్పించాలని అంగన్‌వాడీ నిర్వాహకులు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోయింది. కనీస మౌలిక సౌకర్యాలైన మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కూడా లేక ఇబ్బంది పడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయి. ఓ దశలో చిన్నారులను బాలబడులకు పంపడానికి తల్లిదండ్రులు ఆలోచించేలా పరిస్థితులు నెలకొన్నాయి. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన కొద్ది నెలల్లోనే ఈ సమస్యలపై దృష్టి పెట్టింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, చిన్నారులు, సిబ్బందికి తాగునీటి సదుపాయానికి నిధులు మంజూరు చేశారు. ఐసీడీఎస్ 7 ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 173 మరుగుదొడ్లు, 79 చోట్ల తాగునీటి సౌకర్యం కల్పనకు నిధులు విడుదల చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి రూ.36 లక్షలు, నీటి సరఫరాలకు రూ.17వేలు వెచ్చించారు.



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

త్వరలో అనేక సౌకర్యాలు

అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీనివల్ల సమస్యలు పరిష్కారమవుతాయి. పరిశుభ్రతతో కూడిన నీరు అందిస్తాం. చిన్నారులు మరుగుదొడ్లు వినియోగించడం వల్ల కేంద్రాలు పరిశుభ్రంగా ఉంటాయి. ప్రాజెక్టుకు సంబంధించి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో చర్చించాం. త్వరలో గ్రామాల్లో నిర్మాణాలు చేపడతాం.

- నాగమణి, సీడీపీవో

ఎక్కడెక్కడంటే...?

ప్రాజెక్టుల వారీగా మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించనున్న కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి..

ప్రాజెక్టు	మరుగుదొడ్లు	నీటిసౌకర్యం
పెరవలి	43	10
కొవ్వూరు	47	17
గోపాలపురం	24	12
రాజానగరం	19	14
కోరుకొండ	17	17
రంగంపేట	22	8
మినీ అంగన్‌వాడీ	1	1
మొత్తం	173	79

మేమున్నాం.. మీకు తోడుగా

డ్రైనేజీ సమస్య తీర్చండి

సమస్య: కోరుకొండ సాయిబాబా ఆలయం సమీపంలో గ్రంథాలయానికి వెళ్లే రహదారి పక్కన డ్రైనేజీ తుప్పలతో నిండిపోయింది. ఇటీవల ఈ సమీపంలోనే జలజీవన్ మిషన్ పైపులైను వేశారు. దీంతో మట్టి గుట్టలుగా పేరుకుపోయాయి. పిచ్చి మొక్కలు మొలిచి ఇబ్బందిగా ఉంది.

- హరికృష్ణ, స్థానికుడు

సమాధానం: డ్రైనేజీలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయిస్తాం. మురుగునీరు ముందుకు పారేలా చర్యలు తీసుకుంటాం.

- రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, కోరుకొండ



మృతుడి కుటుంబానికి పరిహారం

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం సుభద్రంపేటకు చెందిన కొత్తపల్లి సతీష్(33) సోలార్ సామగ్రిని తరలిస్తున్న వాహనంలో కూలీగా వెళుతూ.. గురువారం పార్వతీపురం వద్ద ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని రంగంపేట ఊరచెరువు సమీపంలో సతీష్ బంధువులు శుక్రవారం సాయంత్రం డిమాండ్ చేశారు. ఎస్సై తోట కృష్ణసాయి సమక్షంలో గ్రామ పెద్దలు పేపకాయల సాయిబాబు, సాధనాల కృష్ణమూర్తి, పూసల శ్రీనివాస్, కేతా వెంకటేశ్వరరావు ఎగుమతిదారుని సోదరుడు ప్రసాద్‌తో చర్చించారు. ప్రమాదంలో సతీష్ మృతి చెందడం బాధాకరమని, మృతుని కుటుంబానికి రూ.2లక్షల సాయం అందిస్తానని ప్రసాద్ చెప్పారు. సోలార్ కంపెనీ తరపున పరిహారంతో పాటు.. బీమా సాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వైద్యానికి సాయం

టి.నగర్, న్యూస్‌టుడే: కీళ్లవాతంతో బాధపడుతున్న చదలవాడ మేరీకి జైన్ సేవా సమితి ఆధ్వర్యంలో రూ.30 వేలు ఖరీదు చేసే రెండు ఇంజక్షన్లు శుక్రవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో అనూప్ జైన్, అలివేలు, ప్రియ, మొకమాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానం.. అధ్వానం..

వరలక్ష్మీ కాలనీలో ఇదీ పరిస్థితి

హుకుంపేట, న్యూస్‌టుడే: ఆహ్లాదాన్ని పంచాల్సిన ఆ ఉద్యానవనం అధ్వాన స్థితిలో దర్శనమిస్తోంది.. అందరినీ ఆకట్టుకోవాల్సిన స్థానే నిరుపయోగంగా మారింది.. హుకుంపేట పంచాయతీ పరిధిలోని వరలక్ష్మీ కాలనీలో ఉన్న పార్కు ఈ స్థితిలో కనిపిస్తోంది. ఇక్కడ సుమారు ఎకరన్నర స్థలంలో ఉన్న ఇది.. పదేళ్లుగా గడ్డి, తుప్పలు, పిచ్చి మొక్కలతో అస్తవ్యస్తంగా మారింది. ఫలితంగా వినియోగించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. తుప్పలు బాగా పెరిగిపోవడంతో ఇళ్లలోకి విష సర్పాలు చేరుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఉద్యానాన్ని వినియోగంలోకి తీసుకురావాలని వేడుకుంటున్నారు. త్వరలోనే అందుబాటులోకి తెస్తామని హుకుంపేట పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు.

అనుకూలంగా లేదు



చాల ప్రాంతాల్లో పార్కులను చూశాను. ఆడుకునేందుకు అన్ని రకాల పరికరాలతో ఎంతో అనుకూలంగా ఉంటాయి. మా ఇంటికి దగ్గరలోనే ఉన్న ఈ పార్కు ఏళ్లుగా ఉపయోగంలో లేదు. చాలా ఇబ్బందిగా ఉంది.

- భవానీ, స్థానికురాలు

దూరం వెళుతున్నాం



నడక, వ్యాయామం చేయాలంటే దూరంగా ఎక్కడికో వెళ్లాల్సి వస్తోంది. ఈ ఉద్యానం వినియోగంలో ఉంటే చక్కగా ఇక్కడే ఉపయోగించవచ్చు. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు.

- శ్రావ్య, వరలక్ష్మీ కాలనీ



ముక్కు మూసుకుని.. మురుగు తొక్కాల్సిందే

నిత్యం యాత్రికులు, భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు వెళ్లాలంటే అక్కడ మురుగు తొక్కాల్సిందే. ధవళేశ్వరం రామపాదాల రేవుకి వెళ్లే మార్గంలో ఈ పరిస్థితి నెలకొంది. ఇక్కడ ఓ ఇంటి నుంచి వచ్చే మరుగుదొడ్ల నీరు రోడ్డుపైకి చేరుతోంది. దీంతో భవానీ మాలధారణ చేసిన భక్తులు ఇక్కడి రామపాదాలరేవులో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఉదయం, సాయంత్ర ఈ మురుగులోనే రాకపోకలు సాగిస్తున్నారు. పంచాయతీ సిబ్బందికి పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని స్థానికులు అంటున్నారు. దీనిపై ధవళేశ్వరం పంచాయతీ కార్యదర్శి వెంకటరావును వివరణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, ధవళేశ్వరం







కాలనీ ఇళ్లకు విద్యుత్తు కనెక్షన్ ఇప్పించండి



కలెక్టర్‌కు తమగోడు వెళ్లబోసుకుంటున్న గృహనిర్మాణ లబ్ధిదారులు

రాజానగరం, న్యూస్‌టుడే: తాము కట్టుకుంటున్న ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో గృహనిర్మాణం మధ్యలో నిలిచిపోయిందని.. కనెక్షన్ ఇప్పించి సమస్య పరిష్కరించాలని రాజానగరం షిర్డీ సాయి బాబా ఆలయం సమీపంలో ఉన్న గృహ నిర్మాణదారులు కలెక్టర్ ప్రశాంతికి విన్నవించారు. శుక్రవారం రాజానగరం వచ్చిన ఆమెను కలసి ఈ మేరకు అభ్యర్థించారు. తహసీల్దారు లక్ష్మీలావణ్య ద్వారా వివరాలు తెలుసుకున్న కలెక్టర్.. ముందు లేఅవుట్‌లో గృహాలకు విద్యుత్తు సరఫరా పునరుద్ధరించాలని ఆదేశించారు. స్పందించిన ఆమెకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు.



డజను స్టార్ గులాబీలు రూ.100

☛ ఆకాశాన్నంటిన విరుల ధరలు
☛ కొనుగోలుదారులతో పెరిగిన రద్దీ

రకం	ధర (కేజీ రూ.లలో)
స్టార్ గులాబీలు	500
జాజులు	1400
మల్లెలు	1800
కాగడాలు	800
లిల్లీలు	500
చామంతి (తమిళనాడు)	300
చామంతి (నీలం)	400
చామంతి (తెలుపు)	450
బంతి (కర్ణాటక)	130–150
ఆరెంజ్ బంతి	130
కనకాంబరం బారు	450




కడియం, న్యూస్‌టుడే: దసరా సందర్భంగా పూల ధరలు ఆకాశాన్నంటాయి. బహిరంగ మార్కెట్‌లో డజను గులాబీలు రూ.100 మేర ధర పలికాయి. చామంతులు సైతం 250 గ్రాములు రూ.150 మేర అమ్మకం జరిగాయి. రాజమహేంద్రవరంలో ఈ పరిస్థితి కనిపించింది. ఇక, జాతీయ స్థాయిలో విరులకు పేరుగాంచిన కడియపులంక అంతర్రాష్ట్ర పూల మార్కెట్‌లోనూ దసరా సందడి నెలకొంది. కొనుగోలు దారులతో శుక్రవారం మార్కెట్ కిటకిటలాడింది. శరన్నవరాత్రుల కారణంగా నిత్యం సుమారు 30 నుంచి 40 టన్నుల పూలు రవాణా, విక్రయాలు జరిగాయని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు. మరో రెండు వారాల్లో కార్తీక మాసం ప్రారంభమవుతున్న క్రమంలో మార్కెట్ మరింత రద్దీగా మారే అవకాశముంటుందనీ చెబుతున్నారు.

ఇదీ పరిస్థితి విజయదశమి పురస్కరించుకుని శుక్రవారం కడియం పూల మార్కెట్‌లో ధరలు ఈ రీతిన పలికాయి. ఇక్కడి కంటే బయటి మార్కెట్‌లో ధరలు మరింత ఎక్కువగా ఉండటం గమనార్హం.







తనకాలకు సన్మానం



తనకాల నాగేశ్వరరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే, ఇతర నాయకులు

కోరుకొండ, న్యూస్‌టుడే: ఇటీవల విశిష్ట సేవా పురస్కారం అందుకున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తనకాల నాగేశ్వరరావును ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఘనంగా సన్మానించారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం తనకాలను మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ శ్రేణులు, గ్రామస్థుల సమక్షంలో శాలువా, పూలమాలతో సత్కరించి, అభినందించారు. నీరుకొండ వీరన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బూరుగుపూడి జంక్షన్ వద్ద తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో బొడ్డు వెంకటరమణ చౌదరి తనకాలను అభినందించారు.





యువకుడి ఆత్మహత్య



మనోహర్ (పాత చిత్రం)

బిక్కవోలు, న్యూస్‌టుడే: పందలపాక గ్రామానికి చెందిన అవలరెడ్డి మనోహర్ (27) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్సై రవిచంద్ర కుమార్ శుక్రవారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మనోహర్ మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పని చేస్తున్నారు. పండగ కోసం పందలపాక ఇంటికి రాగా ఆ సమయంలో ఇంటి వద్ద ఎవరూ లేరు. ఆయన తల్లి దుర్గా తన వదిన ఇంటికి వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉండటం, లోపలికి వెళ్లి చూస్తే ఫ్యాన్‌కు తన కుమారుడు మనోహర్ ఉరి వేసుకుని ఉండటం కనిపించింది. దీనిపై ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



చికిత్సపొందుతూ బాలిక మృతి

మసీదు సెంటర్(కాకినాడ): విశాఖపట్నం జిల్లాకు చెందిన ఎం.మానస(17) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందింది. వ్యక్తిగత కారణాలతో రాజానగరం పరిధిలో పురుగులమందు తాగడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. ప్రథమ చికిత్స అనంతరం గురువారం జీజీహెచ్‌లో చేర్చారు. దీనిపై రాజానగరం పోలీసులు కేసు నమోదు చేశారు.

సారా విక్రయిస్తున్న ఒకరి అరెస్టు

దానవాయిపేట: వెంకటనగరం ప్రాంతానికి చెందిన ఎం.తాతాలు కాతేరు గ్రామ శివారులో సారా విక్రయిస్తుండగా శుక్రవారం మూడో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.





ప్రకటన

నా క్లయింటు State Bank of India, Rangampeta బ్రాంచి వారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

తూర్పుగోదావరి జిల్లా, రంగంపేట మండలం, పెద్దాపురం సబుడి, చంద్రేడు గ్రామం డోరు నెం. 1-90 రు కాపురస్తులు కంటిపూడి దుర్గా, W/o సత్యనారాయణ అనువారు తమ ఆస్తిని అనగా తూర్పుగోదావరి జిల్లా, రంగంపేట మండలం, చంద్రేడు గ్రామ పంచాయతీకి చెందిన రంగంపేట గ్రామం తాలూకు సర్వే నెం. 199రు దాఖలా డోరు నెం. 1-77 రుకు సమీపములో గల చ॥గ॥ 299.44 లు స్థలమును వారు ది.03-01-2022 సం॥రం తేదీన తూము తిమ్మయ్య, S/o చిట్టెయ్య గారి వద్ద నుండి క్రయం పొంది పెద్దాపురం సబురిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం నెం. 54/2022 రుగా రిజిస్టరీ కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా వారికి దఖలుపడిన ఆస్తిని నా క్లయింటు State Bank of India, Rangampeta Branch నందు డిపాజిట్టు చేసి సదరు ఆస్తిపై ఋణం పొందుటకు వచ్చియున్నారు.

అయితే సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పరిశీలించుచుండగా సదరాస్తికి సంబంధించిన Link దస్తావేజు ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 2446/1982 రు వారి వద్ద కనబడకుండా పోయినది అని సదరు దస్తావేజు పోయిన విషయమును ది.25-07-2024 సం॥రం తేదీన SHO, Rangampeta వారికి తెలియజేయగా వారు వెతికి అన్ని ప్రయత్నములు చేసి సదరు దస్తావేజు దొరకలేదు అని తెలియజేయుచూ Certificate No.MLD012400444026రుగా Certificate జారీ చేసియున్నారు.

అయితే సదరు దస్తావేజు నెం. 2446/1982 SRO, Peddapuram గురించి గానీ, సదరు దస్తావేజుపై ఎవ్వరికైనా ఎట్టి తనఖాలు, ఛార్జీలు, ఆటంకములు, అభ్యంతరములు, హక్కులు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి పది రోజులలోగా (10) నాకు గానీ, నా క్లయింట్‌కు గానీ లిఖితపూర్వకముగా తెలియజేయవలెను. అట్లు గడువు దాటిన తరువాత వచ్చు క్లయిమ్స్ మమ్ములను బైండ్ చేయవు అని ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

పుత్రేవు ఉపేంద్రకుమార్, అడ్వకేట్
డోర్ నెం. 6-17-1/2, టి.నగర్, పందిరివారి వీధి,
రాజమహేంద్రవరం, సెల్: 83309 83308

రాజమహేంద్రవరం.
ది. 10-10-2024.

బంగారు తల్లి.. పార్వతీదేవి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం గోదావరి గట్టున ఉన్న శ్రీఉమా మార్కండేయస్వామి ఆలయంలో కొలువైన పార్వతీదేవి స్వయంభువుగా వెలిశారని భక్తుల విశ్వాసం. అమ్మవారికి పండుగల సందర్భంలో ప్రత్యేకించి బంగారు నగలతో అలంకరిస్తామని ఆలయ ప్రధానార్చకుడు పెద్దింటి నీలకంఠశర్మ తెలిపారు. 1993లో ఆలయ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన చందన రమేష్ అప్పట్లో పార్వతీదేవికి 60 గ్రాముల సువర్ణ కిరీటం బహూకరించారన్నారు. దసరా పర్వదినాల్లో ఈ కిరీటంతో అలంకరిస్తామన్నారు. ఎం. రాజా అనే భక్తుడు 30 గ్రాములతో బంగారు వడ్డాణం అమ్మవారికి బహూకరించారు. పచ్చల హారం, కర్ణాభరణాలు, మంగళసూత్రాలు, మరికొన్ని నగలు అమ్మవారికి కార్తిక పౌర్ణమి, సంక్రాంతి, శివరాత్రి పర్వదినాల్లో అలంకరిస్తామని చెప్పారు. అత్యంత వేడుకగా జరిగే దసరా ఉత్సవాల్లో పార్వతీదేవి ఉత్సవమూర్తికి తిథుల ప్రకారంగా అలంకరించి పూజలు నిర్వహిస్తారు.


ఆభరణాలతో అమ్మవారు

దుష్ట సంహారిణి.. దురిత నివారిణి..

సీతానగరం, కడియం, హుకుంపేట, బిక్కవోలు, రాజానగరం: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజైన శుక్రవారం మహర్నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారు మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సీతానగరం మండలంలోని కాటవరం కనకదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. కడియపులంకలోని శ్రీహరిహర మహాక్షేత్రంలో కొలువైన అపర్ణాసమేత అనంతేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారు కనువిందు చేశారు.

● కడియం శ్రీదేవి ఆలయ ఆవరణలో జరిగిన ప్రత్యేక కుంకుమ పూజల్లో విరివిగా భక్తులు పాల్గొన్నారు. హుకుంపేట పరిధిలోని బాలాజీపేట కూడలిలో, హుకుంపేట ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో.. పాత రామాలయం వద్ద ఉన్న కనకదుర్గ ఆలయంలో విశేష అలంకరణలు చేశారు.

● బలభద్రపురం అయ్యప్పస్వామి, సంతోషి మాత దేవాలయాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద భవానీ దంపతుల మాలధారులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ అనంతరం లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని వేద పండితుడు కామేశ్ శర్మ నిర్వహించారు. సబ్బెళ్ల రామారెడ్డి గురుస్వామి, సబ్బెళ్ల వీర్రాఘవరెడ్డి దంపతులు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

● రాజానగరంలోని గాంధీ మహాత్ముని విగ్రహ కూడలి వద్ద అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. దివాన్‌చెరువులో శ్రీ శారదా నర్సింగ్ హోమ్ అధినేత డా. కేవీఆర్ సుబ్రహ్మణ్యం సతీమణి సుబ్బలక్ష్మి విశ్వేశ్వరి ఆలయ ప్రాంగణంలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు.


ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో..


దివాన్‌చెరువులో ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువు


కాటవరంలో..


గోకవరం దేవీచౌక్‌లో...


బిక్కవోలులో..


రాజానగరంలో..


కాతేరులో బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్న మహిళలు

వేడుకగా బతుకమ్మ బోనాలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: కాతేరు శ్రీదేవినగర్ బీసీకాలనీలోని విజయదుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీదేవి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పిల్లల చేత సరస్వతీ పూజ చేయించి.. సంప్రదాయ దుస్తుల్లో గౌరీ పూజలు చేశారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చక్రద్వారబంధంలో దేవతా విగ్రహాల ప్రతిష్ఠ

చక్రద్వారబంధం (రాజానగరం): మండలంలోని చక్రద్వారబంధంలో దేవీచౌక్ వద్ద శుక్రవారం మృత్యుంజయుడు, ఆంజనేయ స్వామి, గరుత్మంతుడి విగ్రహాలను ఘనంగా ప్రతిష్ఠింపజేశారు. ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ మంత్రోచ్ఛారణలతో నల్లమిల్లి వీరభద్రరావు, భవానీ దంపతుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు.


మృత్యుంజయుని విగ్రహం

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూపాయల్లో)
కొత్తకొబ్బరి పెద్ద (మొబ్బుడికి)		11,500
పాతకాయ:	గండేరా	17,500
	గటగట	15,500
కొత్తకాయ:	గండేరా	16,500
	గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		14,000-15,000
కొత్త (పచ్చి) కాయ		13,500-14,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		3,750
కిలో		260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	125-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్ట్	213-00
స్కిన్‌లెస్	243-00

బొమ్మూరు చెరువు కట్ట సుందరీకరణ

గోరంట్ల బుచ్చయ్యచౌదరి

బొమ్మూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బొమ్మూరు నేతాజీనగర్‌లో కనకదుర్గ ఆలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే చేత పూజలు చేయించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలు వివరించారు. కనకదుర్గ ఆలయంపై 11కేవీ లైన్ ఉండటం వల్ల సమస్యగా ఉందని స్థానికులు చెప్పారు. ఆయన ఏఈ శ్రీనుబాబుతో మాట్లాడారు. నేతాజీనగర్‌లో విద్యుత్తు సమస్యలను వారంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. బొమ్మూరు చెరువు గట్టు త్వరలో ఆధునికీకరించి.. కంబాలచెరువు పార్కులా సుందరీకరిస్తామన్నారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేయమని ఎంపీడీవో శ్రీనివాసరావును ఆదేశించారు. తెదేపా మండల అధ్యక్షుడు మత్యేటి ప్రసాద్, కామిని ప్రసాద్ చౌదరి, భీమరశెట్టి రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధవళేశ్వరం: స్థానిక ఎర్రకొండ ప్రాంతంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి శుక్రవారం పర్యటించారు. తెదేపా నాయకుడు సొహాద శ్రీనివాసరెడ్డి సమకూర్చిన రూ.లక్ష నిధులతో పునర్నిర్మాణం చేసిన విజయదుర్గ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక సమస్యలపై ఆరా తీశారు. నేతాజీనగర్‌లోని జిల్లా పవర్‌లిఫ్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.సత్యనారాయణ ఆధ్వర్యంలో జిమ్‌లో ఏర్పాటు చేసిన నూతన వ్యాయామ పరికరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. మార్ని వాసుదేవ్, పంచాది అప్పారావు, వారిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


స్థానికుల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గోరంట్ల

తలసేమియా బాధితులను ఆదుకోవాలి

దేవీచౌక్: తలసేమియా బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. శుక్రవారం స్థానిక చందాగ్రంథాలయంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్, బెంగళూర్ గోల్డ్ స్పిరిట్ దర్గా హ్యూ సొసైటీ, జైన్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు, రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుచ్చయ్యచౌదరి అమ్మవారిని దర్శించుకుని రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. జీవన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోరంట్ల రవిరామ్ కిరణ్, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ రక్తదానం చేయడానికి నగరంలో బ్లడ్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చారన్నారు. తద్వారా మెరుగైన సేవలందిస్తున్నట్లు వివరించారు.


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

రూ.17కోట్లతో పల్లె పండుగ పనులకు శ్రీకారం

కోరుకొండ, న్యూస్‌టుడే: రాజానగరం నియోజకవర్గంలో ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పల్లె పండుగ కార్యక్రమంలో రూ.17 కోట్లతో పనులకు శ్రీకారం చేస్తున్నామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. కోరుకొండ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాల ఎంపీడీవోలు, ఇతర అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వంలో పూర్తికాని డ్రైనేజీలు, సీసీ రహదారుల తదితర పనులు అనేకం పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గ్రామాల్లో అత్యవసర పనులు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.


మహేంద్రవాడలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

రెండ్రోజుల ముందుగానే వేడుకలు: ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి (గ్రామీణ): అనపర్తి నియోజకవర్గంలో రెండు రోజుల ముందుగానే పల్లె పండుగ వారోత్సవాలు మొదలు పెట్టినట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. అనపర్తి మండలం రామవరం, మహేంద్రవాడ గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గత ఐదేళ్లుగా పల్లెలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సారథ్యంలో నేడు నిధులు పెద్దఎత్తున వినియోగానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. సీసీ రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈనెల 14 నుంచి పల్లె పండుగ వారోత్సవాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దశలవారీగా సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.